01ATP27_01ATP27.qxd 27-12-2022 PM 10:40 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 28 డిసెంబర్ 2022 పేజీలు : 04

అర్హులందరికీ పథకాలు

- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి
- నవరత్నాలు-ద్వైవార్షిక నగదు బదిలీ కార్యక్రమంలో 10 పథకాలలో అర్హులకు చెక్కు పంపిణీ
- అదనంగా 2021 ఖరీఫ్‌లో నష్టపోయిన 7475 మంది రైతులకు రూ.61.74 కోట్ల బీమా విడుదల

లబ్దిదారులకు చెక్కును అందజేస్తున్న కలెక్టర్ తదితరులు

అనంతపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో

జిల్లాలో అర్హులై ఉండి పథకాల లబ్ది పొందని 10,283 మందికి పది రకాల పథకాల ద్వారా రూ.18.09 కోట్ల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి లబ్దిదారులకు అందజేశారు. ఇదే కాక 2021 ఖరీఫ్‌లో పంట నష్టపోయి పరిహారం అందని 7,475 మంది రైతులకు రూ.61.74కోట్ల చెక్కును అందించారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో అర్హులై ఉండి లబ్దిపొందని వారికి నగదు బదిలీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఏ పథకానికైనా అర్హులైన లబ్దిదారులు పొరపాటున సొమ్ము జమాకకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పథకాల ఫలాలు పొందని వారి కోసం సంవత్సరంలో రెండు సార్లు తిరిగి దరఖాస్తు చేసుకుని లబ్ది పొందే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, నగర మేయర్ వసీం, జిల్లా గ్రంథాలయ చైర్ పర్సన్ ఉమా మోహన్‌రెడ్డి, ఆర్టిసి రీజనల్ చైర్మన్ పర్సన్ మంజుల, నాటక అకాడమీ చైర్‌పర్సన్ హరిత, జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, ఆన్సెట్ సీఈఓ కేశవనాయుడు, బిసి కార్పోరేషన్ ఈడి నాగముని, జిల్లా బిసి సంక్షేమ, సాధికార అధికారి ఖుష్బూ కొఠారి, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్, జిల్లా పశు సంవర్ధక అధికారి రత్నకుమార్, చేనేత జౌళి అధికారి బసవరాజు, డిటిసి శివరామ ప్రసాద్, ఆత్మకూరు ఎంపిపి హేమలత, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

పథకాలు-బదిలీ చేసిన నగదు-లబ్దిదారుల సంఖ్య వివరాలు : జగనన్న అమ్మఒడి 1737 మందికి రూ.225.81 లక్షలు, వైఎస్ఆర్ కాపు నేస్తం 392 మందికి రూ.58.80 లక్షలు, వైఎస్ఆర్ నేతన్న నేస్తం 213 మందికి రూ.51.12లక్షలు, వైఎస్ఆర్ వాహన మిత్ర 310 మందికి రూ.31లక్షలు, వైఎస్ఆర్ చేయూత 1513 మందికి రూ.283.68లక్షలు, ఈబిసి నేస్తం 34మందికి రూ.5.10 లక్షలు, జగనన్న వసతి దీవెన 879 మందికి రూ.78.30 లక్షలు, జగనన్న విద్యా దీవెన 5183 మందికి రూ.1073 లక్షలు, వైఎస్ఆర్ మత్స్యకార భరోసా జిల్లాలో లబ్దిదారులు లేరు. మొత్తం 10,283 మందిఇక రూ.1809.01 లక్షలు 2021 ఖరీఫ్ పంట నష్టం భీమా 7475 మందికి రూ.61.74 కోట్లు ఉందన్నారు.

పంటల భీమా అందించినందుకు కృతజ్ఞతలు : (ఓబి రెడ్డి, మర్తాడు, గార్లదిన్నె)

2021 ఖరీఫ్‌లో అధిక వర్షాల కారణంగా వరి పంట నష్టపోయారు. బీ వా పొందడానికి అర్హత కలిగిన రైతుల జాబితాలో పేరున్నప్పటికీ సాంకేతిక కారణాల వల్ల పరిహారం అందలేదు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తానని అన్న మాట ప్రకారం ఇతర పథకాల లబ్దిదారులతో పాటు రైతులకు సైతం బీమా సొమ్మును విడుదల చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.

చేదోడు లభించింది : జ్యోతి (నేతాజీ నగర్, అనంతపురం)

జగనన్న చేదోడు పథకం కింద టైలరింగ్ యూనిట్ కోసం సరైన సమయంలో దరఖాస్తు చేసుకోలేకపోయాను. వాలంటీర్ సాయంతో తిరిగి దరఖాస్తు చేసుకుని ఈ రోజు రూ.10,000 నగదు పొందాను.

లబ్దిదారులకు పథకాలు అందించడంలో వాలంటీర్లదే ముఖ్య పాత్ర

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి..సమావేశానికి హాజరైన నూతన సచివాలయ కన్వీనర్లు, బాలంటీర్లు, నాయకులు.

అనంతపురం రూరల్,డిసెంబర్27ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్దిదారులకు అందించడంలో వాలంటీర్లదే ముఖ్య పాత్ర అన్ని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తెలిపారు.అనంత రూరల్ మండలంలోని వాలంటీర్లు నూతనంగా సచివాలయ కన్వీనర్లతో మంగళవారం ఆర్‌కె ఫంక్షన్ హాల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సా ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్ల నుంచి అర్హతే ప్రామా ణికంగా లబ్దిదారులను గుర్తిస్తూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను మంజూరు చేస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలు మరింత పారదర్శకంగా అందించడం కోసం గ్రామ సచివాలయాల పరిధీలో పార్టీ తరుపున ముగ్గురు కన్వీనర్లును నియమించడం జరుగుతుందన్నారు.వీరు సంబందిత గ్రామ సచివాలయాల పరిధీలో పార్టీ కార్యక్రమాలను చూడడం జరుగుతుందన్నారు. సచివాలయాల పరిధీలో పార్టీ కన్వీనర్లు, గృహ సారధుల పని తీరుపై నిరంతరం పరివేక్షణ ఉంటుందన్నారు. చంద్రబాబునాయుడు టిడిపికి ఓటమి తప్పదని గ్రహించి ప్రజ లను తప్పుదోవ పట్టించేందుకు కుయుక్తులు చేయడం జరుగుతుందని ఆ కుయుక్తులను ప్రజలందరు తిప్పికొట్టి రాబోయే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని సిఎంగా గెలిపిస్తే మరో 20 సంవత్సరాలు ఆయనే ముఖ్య మంత్రిగా గెలుస్తారన్నారు.సిఎం జగన్ అభివృద్ధి,సంక్షేమంను రెండు కళ్లుగా భావించి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తేంటే బాబుతో పాటు కొన్ని దుష్టశక్తులు అడ్డుపడుతున్నాయన్నారు.వీరందరినఇ వచ్చే ఎన్నికల్లో ఓటు రూపంలో తగ్గిన బుద్ధిచెప్పేందుకు సమాయత్తమవుతున్నామన్నారు.నూతనంగా ఎంపికైన సచివాలయాల కన్వీనర్లు పార్టీని గెలిపించుకుని వచ్చినప్పుడు కచ్చితంగా పార్టీ నుంచి వారికి తప్పక గుర్తింపు ఉంటుందన్నారు. ఈ పదవి మీకు అవకాశం కాదు ఒక బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య,బిసి నాయకుడు ధనుంజయ యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు నాగేశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య,వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి,జెడ్‌పిటిసి చంద్రకుమార్, మండలకన్వీ నర్లుగోవింద్‌రెడ్డి,పవన్, సర్పంచ్లుకృష్ణయ్య,సావిత్రి శ్రీనివాసులు, భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, అంజినేయులు యాదవ్, పుష్పావతి లింగమయ్య,సుబ్బిరెడ్డి,కోఅప్షన్ సభ్యులు ముస్తాఫా,ఎంపిటిసిలు వడ్డే శ్రీనివాసులు,రాగే రేవతి పెద్దప్ప, కెపి సోమశేఖర్‌రెడ్డి,రజిత రామకృష్ణారెడ్డి,నాయకులు ,కార్యకర్తలు, వలంటర్లీ తదితరులు పాల్గొన్నారు.

పని ప్రదేశపు ఫలకాల సొమ్ము స్వాహా..?

- ఆలస్యంగా వెలుగుచూసిన ఉపాధి భాగోతం
- తిరిగి చెల్లించడానికి ససేమిరా అంటున్న అధికారి

పని ప్రదేశంలో ఏర్పాటు చేయాల్సిన వివరాలతో కూడిన ఫలకాలు..!

తాడిపత్రి, ప్రభాతవార్త:

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల వద్ద ఆ పనుల వివరాలకు సంబంధించిన ఫలకాలు(సైన్ బోర్డులు) ఏర్పాటు చేయడంలోనూ అధికారులు చేతివాటం ప్రదర్శించినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రూ. లక్షల్లో స్వాహా చేసిన సొమ్మును సామాజిక తనిఖీల బృందాలు గుర్తించి తిరిగి చెల్లించమంటుంటే స్వాహా చేసిన అధికారి ససేమిరా అంటుండటం చర్చనీయాంశంగా మారింది.

!! రూ. 30 లక్షలకు పైగా పనులు..!

తాడిపత్రి నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో 2019-20, 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి 3,049 పని ప్రదేశాల వద్ద రూ. 30.68 లక్షలు వెచ్చించి వివరాలతో కూడిన ఫలకాలు ఏర్పాటు చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. తాడిపత్రి మండలంలో 766 పని ప్రదేశాల వద్ద రూ. 6,67,161 లు, యాడికి మండలంలో 749 ప్రదేశాల్లో రూ. 9,03,330 లు, పెద్దపప్పూరు మండలంలోని 446 పని ప్రదేశాల్లో రూ. 3,,55,825 లు, పెద్దవడుగూరు మండలంలోని 1,088 పని ప్రదేశాల్లో రూ. 11,42,207 లు వెచ్చించి పని వివరాలు తెలిపే ఫలకాలు ఏర్పాటు చేశారని నివేదికలు చెబుతున్నాయి.

ఐయాడికి మండలంలో రూ. 9 లక్షలు స్వాహా..?

నియోజకవర్గంలోని యాడికి మండలంలో 14 పంచాయతీల పరిధిలో 749 సైన్ బోర్డులు ఏర్పాటు చేశామని, ఇందుకోసం రూ. 9,03,330 లు వెచ్చించినట్లు అధికారులు నివేదికలు సమర్పించారు. అయితే ఇందులో ఖర్చు పెట్టింది గోరంత..కాజేసింది కొండంత అన్నట్లు సామాజిక తనిఖీలు చూపుతున్నాయని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. రహదారుల పక్కన, ఉన్నతాధికారులు పరిశీలించే అవకాశాలు ఉన్నచోట అక్కడక్కడ పని వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఓ మండల స్థాయి అధికారి ఈ సొమ్ములో అగ్రభాగం స్వాహా చేసి ఇటీవలే బదిలీపై వెళ్లాడని, సిబ్బందిపై పట్టున్న ఆయన ఈ స్వాహా పర్వం బయటికి రాకుండా చక్కగా ఇక్కడి నుంచి జారుకున్నాడని చర్చించుకుంటున్నారు.

!!మెక్కిన సొమ్ము కక్కిస్తారా..?

పని ప్రదేశాల్లో బండలపై రాసే రాతల్లోనే రూ. 9 లక్షలకు పైగా మెక్కిన ఆ అధికారి నుంచి ఆ సొమ్మును కక్కిసారా..కనుమరుగు చేస్తారా అనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఆయన ఆధీనంలో ఉండే ఒక్క పనిలోనే ఇంత సొమ్ము జేబు నింపుకుంటే ఆయన పరిధిలో ఎన్నోపనులు సాగుతుంటాయని, వాటిలో మరెంత చేతివాటం ప్రదర్శించారో విచారిస్తే కాని బయట పడదని స్థానికులు చర్చించుకుంటున్నారు.

వర్క్ ఆర్డర్స్ ముసుగులో డిప్యుటేషన్స్

- డీల్ కుదిరితే వర్క్ ఆర్డర్ రెడీ -కమిషనర్ నివేదికలను తుంగలోకి తొక్కిన వైనం -పరిమితికిమించి జరిగిన వర్క్‌ఆర్డర్స్ (డిప్యుటేషన్స్)

మాకు ముడుపులు చెల్లించండి మీకు నచ్చినచోటే విధులు నిర్వహించండి అంతే ఎవరైనా అడిగితే వర్క్ ఆర్డర్స్ అంటూ సమాదానం ఇవ్వండి. మీకు మేము ఉన్నాం నిశ్చింతగా మీరు మీ విధులు నిర్వహించండి.

మేము మీ కోసం ఇంత చేస్తున్నాము మాకు పై అధికారుల నుంచి ఓత్తిడి వుంటుంది కదా మమ్మల్ని మీరు చూసుకోండి పైస్థాయి అధికారులను నేను చూసుకుంటా అని అంటూ...జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి వ్యవహరిస్తున్న తీరు ఇది. పై అధికారులకి వర్క్ ఆర్డర్స్‌అంటూ..లోపాయకార ఒప్పందాలతో పరిమితికిమించి డిప్యుటేషన్ల పర్వం కొనసాగుతుందని చెప్పవచ్చు.

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్27, ప్రభాతవార్త

రాష్ట్రంలో వైద్య విధాన పరిషత్ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కొన్ని వందలు మెదలుకొని వేల పోస్టులను భర్తి చేసి సీహెచ్‌సీ, ఏరియా అసుపత్రులు, సీడీ అసుపత్రులు, డీసీహెచ్‌యస్ నందు ఎంత మంది సిబ్బంది ఉండాలో నిర్ణయించి రీ డిప్లేమేంట్ విదానాన్ని పెంపోందిస్తు అసుపత్రుల సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నియమకాలు చేపట్టింది. తాలూక, మున్సిపాలిటీ కేంద్రాల్లో ఉన్న వైద్య విధాన పరిషత్ నూతన ఒరవడికి శ్రీకారం చూట్టింది రాష్ట్ర ప్రభుత్వం. ఈ క్రమంలోనే రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ జిల్లా కేంద్రంగా ఉన్నటువంటి డీసీహెచ్‌యస్ కేంద్రాలకు ఎవరిని ఎటువంటి ఉద్యోగులను, డాక్టర్లను డిప్యుటేషన్స్ చేయకుడదు అలాంటివి ఏవైన ఉంటే వాటిని, వారి అభ్యర్థనలను తిరస్కరించాలని ఏప్రిల్ 4వ తేదిన ప్రభుత్వ అధేశాలతో ఆంధ్రప్రధేశ్ వైద్యవిధాన పరిషత్ కమీషనర్ ఒక సర్క్యులర్‌ను విడుదల చేశారు. ప్రభుత్వం, ఆరోగ్యశాఖ కమీషనర్లు ఎన్ని సరు ్యలర్లరు విడుదల చేసినప్పటికి డీసీహెచ్‌యస్‌లో ఉన్న ఓ అధికారులకి ఉన్న దన దాహానికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. అనంత జిలా ్ల కేంద్రంలోనున్న డీసీహెచ్‌యస్ విభాగం నందు ఓక ఉన్నతాధికారి మెదలుకొని సీనియర్ సహాయకుల వద్ద జరుగుతున్న లోపాయకార ఒప్పందం ఇది. వైద్య విధాన పరిషత్ పరిధిలో ఉన్న డాక్టర్ల దగ్గర నుంచి నరు ్సలు, ఫార్మాసిస్టులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది వరకు అన్ని విభాగాల సిబ్బంది నియమకాలు, బదిలీలు, తాత్కలిక బదిలీలు ప్రభుత్వం, వైద్యవిదాన పరిషత్ నిభందనలతో బదిలీల సమయంలో చేయాల్సింది డీసీహెచ్‌యస్ విభాగమే. కాకపోతే వైద్య విధాన పరిషత్ నిభందనలకు విరుద్దంగా డిప్యుటేషన్స్‌కు మారు పేరుగా వర్క్ అర్డర్ అనే నూతన విధానంతో జిల్లా అసుపత్రి సమన్వయ అధికారి ముందుకు వెళ్ళుతుందనే చేప్పవచ్చు. డీసీహెచ్‌యస్ నందు జరుగుతున్న వర్క్ అర్డర్స్ ముసుగులో డిప్యుటేషన్స్ వ్యవహారంలో అందరికి తెలసి అధికారికంగా 9మందికి వర్క్‌అర్డర్స్ కల్పిస్తే...కమీషనర్ డ్యాష్ బోర్డుకు 40మందిని వర్క్ అర ్డర్ పేరుతో డిప్యూటేషన్ జరిగినట్లు అధికారికంగా తెలిపారు. ఈ విషయంపై కమీషనర్ జిల్లా అధికారిని వివరణ కోరగా పోంతన లేని సమాదానం ఇచ్చినట్లు సమాచారం. వర్క్ అర్డర్ పోందిన ఒకోక్కరి నుంచి అక్షరాల లక్ష రుపాయలకు పైగా తీసుకున్నట్లు సమాచారం. ఇక్కడితో సరిపెట్టని అధికారి వర్క్ అర్డర్ ఉన్నంత కాలం మూడు నెలలకు ఒక్కసారి పాతిక వేల రుపాయలు ముడుపులు పుచ్చుకుంటున్నట్లు సమాచారం. ప్రస్తుతం కాలానికి అనుగుణంగా వ్యాప్తి చెందుతున్న రోగాల దృష్ట్యా పెరుగుతున్న అదనపు పని భారంగా ఏదైన సమస్యలున్న చోట జిల్లా అసుపత్రుల సమన్వయ అధికారి పరిధిలో జిల్లా కలెక్టర్ అనుమతులతో తాత్కలిక ఉపశమనం కొరకు 3నెలలు పాటు వర్క్ అర్డర్‌పై నియమించుకునే అధికారం డీసీహెచ్‌యస్‌కు ఉన్నప్పటికి పరిమితికి మించి వర్క్ అర ్డర్స్ ఇవ్వడం కమిషనర్ నిభందనలను ఉల్లఘించినట్లే అని పలువురు విమర్శిస్తున్నారు.

పామిడిలో నిబంధనలను అతిక్రమించిన ప్రథమ చికిత్సా కేంద్రాలు సీజ్

- ప్రథమ చికిత్స కేంద్రాలు ప్రథమ చికిత్సకే పరిమితం - నిబందనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు - విలేఖరుల సమావేశంలో డిపిఎంఓ చెన్నకేశవులు

శ్రీనివాస ప్రథమ చికిత్స కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు, శ్రీనివాస ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేస్తున్న దృశ్యం..సీజ్ కాబడిన మరో ప్రథమ చికిత్స కేంద్రం (వరలక్ష్మి క్లీనిక్).

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న డిపిఎంఓ చెన్నకేశవులు.

పామిడి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

పట్టణలోని ప్రథమ చికిత్స కేంద్రాల్లో మంగళవారం డిపిఎంఓ చెన్నకేశవులు, సహ అధికారి త్యాగరాజు, హెచ్‌ఈఓ లక్ష్మిదేవిలు ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. ప్రభుత్వ నిబందనలకు విరుద్దంగా సూదిమందు, సెలన్ బాటిల్ ఎక్కిస్తూ ప్రథమ చికిత్స కేంద్రాల్లో బెడ్స్ సైతం సమకూర్చుకున్న ఎద్దులపల్లి, బిసిసి రోడ్డుల్లోని వరలక్ష్మి, శ్రీనివాస ప్రథమ చికిత్స కేంద్రాలను సీజ్ చేశారు. ప్రభుత్వ నిబందనలకు విరుద్దంగా ఆర్‌ఎంపీలు ప్రథమ చికిత్స కేందాల్లో అన్నిరకాల వైద్యసేవలను అందిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న విషయం తెలిసిందే. ఇటీవల వివిధ ప్రాంతాల్లోని ప్రథమ చికిత్స కేంద్రాల్లో ఆర్‌ఎంపీల వైద్యసేవలు వికటించి పలువురు ప్రాణాలను కోల్పోవటంతో స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లా వ్యాప్తింగా ప్రథమ చికిత్స కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేపట్టి నిబందనలను అతిక్రమిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలను సీజ్ చేసి నివేదికలను అందజేయాలని జిల్లా వైద్యాధికారులకు ఆదేశించిన నేపద్యంలో పామిడిలో పర్యటించిన డిపిఎంఓ చెన్నకేశవులు బృందం నిబందనలను అతిక్రమించి వైద్యసేవలను అందిస్తున్న రెండు ప్రథమ చికిత్స కేంద్రాలను సీజ్ చేయటం గమనించదగ్గ విషయం. ప్రథమ చికిత్స కేంద్రాల్లో ఆర్‌ఎంపీలు నిబందనలను పాటిస్తూ రోగులకు గాయాలకు డ్రెస్సింగ్ చేస్తూనే ప్రథమ చిక్సిను మాత్రమే అందజేయాలని సూదిమదు, సెలన్ బాటిల్స్ చికిత్స చేయరాదని ప్రభుత్వ మార్గదర్శకాలను అతిక్రమించి వైద్యసేవలను అందిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీజ్ కాబడిన ప్రథమచికిత్స కేంద్రాల ఆర్‌ఎంపీలు జిల్లా వైద్యాధికారిని సంప్రదించిన తమ సంజాయిషీ ఇచ్చుకోవాల్సివుందని ఆయన వెల్లడించారు. డిపిఎంఓ చెన్నకేశవులు బృందం ప్రథమ చికిత్స కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారన్న విషయాన్ని తెలుసుకున్న పట్టణంలోని పలువురు ఆర్‌ఎంపీలు తమ తమ ప్రథమ చికిత్స కేంద్రాలను మూసివేవేయటం గమనార్హం. ఇదిలావుండగా గతంలోనూ ప్రథమ చికిత్స కేంద్రాలను తనిఖీ చేసిన వైదా ్యధికారులు ఆర్‌ఎంపీలు తమ ప్రథమ చికిత్స కేంద్రాల్లోనే అన్నిరకాల వైద్యసేవలను అందిస్తూ మెడికల్ స్టోర్‌ను తలపించే విధంగా మెడిసిన్‌ను తమ వద్దే ఉంచుకుని రోగులకు వైద్యసేవలను అందిస్తూ వారే మందులను విక్రమిస్తుండటం కారణంగా వరలక్ష్మి, మహబూబ్‌బాషా ప్రథమ చికిత్స కేంద్రాల నిర్వాహకులపై కేసులు నమోదు చేసిన విషయం అందరికీ తెలిసిందే. తదనంతరం పలువురు ఆర్‌ఎంపీలు తమ ప్రథమ చికిత్స కేంద్రాల ప్రక్కనే వారే సొంతంగా మెడికల్ స్టోర్స్‌ను పెట్టుకుని ప్రథమ చికిత్స కేంద్రంలో రోగికి వైద్యం అందించి ఆయనే ప్రక్కనున్న మెడికల్ స్టోర్‌లోకి వెళ్ళి మందులను తీసుకొచ్చి రోగుల వద్ద రూ.వందల సొమ్మును ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు. ఇప్పటికైనా పట్టణంలో ఎన్ని ప్రథమ చికిత్స కేంద్రాలు ఉన్నాయి.. వాటిలో ఆర్‌ఎంపీలు నిబందనలకు అనుగుణంగా వైద్యసేవలను అందిస్తున్నారా.. వారికి ఉండవలసిన అర్హతలు ఏమిటి.. వారు ఏయే రోగాలకు వైద్యసేవలను అందించాలి.. ఏయే రోగాలకు వైద్యసేవలు అందించకూడదు.. మెడికల్ స్టోర్స్ ఎన్ని.. వాటిలో కంపెనీ మెడిసిన్స్ విక్రయిస్తున్నారా.. లేక జనరిక్ మందులను విక్రయిస్తున్నారా.. అసలు మెడికల్ స్టోర్స్ ప్రస్తుతం ఉన్నటువంటి వారిపైనే సర్టిఫికెట్స్ ఉన్నాయా.. లేకపోతే ఎవరి పేరుతో ఉన్నాయి.. మరొకరి సర్టిఫికెట్స్‌తో మెడికల్ స్టోర్స్ నడుపుకోవచ్చా.. వీటన్నింటిని పరిశీలించటానికి ఓ కమిటీని రూపొందించి ప్రథమ చికిత్స కేందాల్లో ప్రభుత్వ నిబందనల ప్రకారం అందించాల్సిన వైద్యసేవలపై బోర్డులను ప్రదర్శించేలా ఆదేశాలను జారీ చేస్తూనే మెడికల్ స్టోర్స్‌ల్లో జనరిక్ మందులను విక్రయించకుండా చర్యలు చేపట్టి నిబందనలను అతిక్రమిస్తూ వైద్యసేవలను అందిస్తున్న ఆర్‌ఎంపీలు, జనరిక్ మందులను విక్రయిస్తున్న మెడికల్ స్టోర్స్‌ను సీజ్ చేస్తూనే నిర్వాహకులను కఠినంగా శిక్షిస్తూ ప్రజారోగ్యాలను కాపాడాల్సిన అవసరం ఎంతైనావుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

జిల్లా వక్ఫ్ బోర్డుచైర్మన్‌గా కాగజ్‌ఘర్ రిజ్వాన్ నియామకం

అనంతపురం సిటీ, డిసెంబర్ 27 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా కాగజ్‌ఘర్ రిజ్వాన్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఖాదర్‌బాషా, కాగజ్‌ఘర్ రిజ్వాన్‌కు మంగళవారం ఉత్తర్వులు అందజేశారు. జిల్లాలోని సైతం వక్ఫ్‌బోర్డులను ఏర్పాటు చేస్తూ తొలిసారిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇటీవల నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా అనంతపురం నగర్‌కు చెందిన కాగజ్‌ఘర్‌రిజ్వాన్‌కు చైర్మన్‌గా అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనను వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రికి, సహకరించిన అర్బన్‌ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డితోపాటు జిల్లాలోని ఎంపిలు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి అనేక కార్యక్రమాల్లో పాల్గొనడంతోపాటు ఎన్నికల సమయంలో రాష్ట్రమైనార్టీ అధ్యయన కమిటీ సభ్యునిగా ఆయన పనిచేశారు. ఈసందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా నియామక పత్రం పొందుతున్న కాగజ్‌ఘర్ రిజ్వాన్

మునుపెన్నడూలేని విధంగా సంక్షేమ పథకాల అమలు

-హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ -జిల్లాలో 7,422 మంది లబ్ధిదారులకు రూ.11.84 కోట్లు పంపిణీ -కలెక్టర్ బసంత్‌కుమార్

ప్రత్యక్ష ప్రసారం వీక్షిస్తున్న కలెక్టర్ బసంత్‌కుమార్, ఎంపిగోరంట్ల మాధవ్ తదితరులు

శ్రీసత్యసాయి జిల్లా, డిసెంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మునుపెన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్ పేర్కొన్నారు. మంగళవారం ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి నవరత్నాలు-ద్వైవార్షిక నగదు మంజూలో భాగంగా బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాలలోకి నగదు జమచేసే క్యాక్రమాన్ని పుట్టపర్తి కలెక్టరేట్ నుండి ఎంపి గోరంట్ల మాధవ్, జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, జిల్లాపరిషత్ జడ్పి ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఒక్కళిగ కార్పోరేషన్ ఛైర్‌పర్సన్ నళిని, ఎడిసిస బ్యాంక్ ఛైర్‌పర్సన్ లిఖిత, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రమణారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, పుట్టపర్తి ఎంపిపి రమణారెడ్డి తదితరులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ చిత్తశుద్ధితో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని, వైఎస్ఆర్ కాపునేస్తం, నేతన్ననేస్తం, వాహన మిత్ర, చేయూత, ఈబిసి నేస్తం, జగనన్న చేదోడు, వైఎస్ఆర్ మత్స్య భరోసా, జగనన్న వసతిదీవెన, విద్యాదీవెన లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. అవినీతికి, కుల, మత, వర్గ, మిగతా 4 లో

ముద్దలాపురం,పిల్లలపల్లిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రసంగిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం డిశంబర్ 27 ప్రభాత వార్త, : మండలం పరిధిలోని పిల్లలపల్లి, ముద్దలాపురం గ్రామంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు ఘనగానిర్వహించారు దేవరాజు,రూపలు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా రాష్ట్ర ఉత్తమ సమాజిక సేవా అవార్డు గ్రహిత చల్లా కాషోర్ చౌదరి పాల్గొని ప్రసలగిస్తూఏసు ప్రభువు అందరి జీవితాలలో వెలెగులు నిపడానికి వచ్చాడని దేవుని కృపతో అందరూ సంతోషంతో వుండేలా సూస్తాడని అన్నారు.క్రీస్తు సోకాలు క్రీస్తుగానాలు అలకించారు అనంతరం కేక్‌కటచేసి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి.రోజ్లీ రాజేష్,విల్సన్.మైఖెల్,జాల్‌పాల్ తదితరుల పాల్గొన్నారు.

ఎన్ఆర్ నగర్ కాలనీవాసులకు పట్టాలు మంజూరు చేయండి

తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి, డిసెంబర్ 27 ప్రభాతవార్త : మండల కేంద్రమైన లేపాక్షికి సమీపంలో పదేళ్ల క్రితం ఏర్పాటు చేసుకున్న ఎన్ఆర్ నగర్ కాలనీవాసులకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ కార్యదర్శి శివప్ప ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయం ముందు మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆ ప్రభుత్వ భూమిలో ఇళ్లు నిర్మించుకున్న నిరుపేదలకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలని తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేపాక్షి షాధీఖానాకు పక్కనే వున్న సర్వేనెంబర్ 455-2లో 2013వ సంవత్సరంలో సిపిఐ పోరాటం చేసి నిరుపేదలకు ఆ భూమిని పంచడం జరిగిందన్నారు. పలువురు నిరుపేదలు అతికష్టంపై కూలినాలీ చేసుకుని ఇళ్లను నిర్మించుకోవడం జరిగిందన్నారు. చాలీచాలని ఇళ్లల్లో వారు స్థిర నివాసం ఏర్పరచుకుని జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఆ భూమి ప్రస్తుతం ప్రభుత్వ డికేడ్ భూమిగా వుందన్నారు. ఆ భూమికి ప్రపోజల్ పట్టా తప్ప శాశ్వత పట్టాలేదన్నారు. ఆ ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కావడంతో పాటు బంజరభూమిగా వుండడం వల్లనే ఎన్ఆర్ నగర్‌కాలనీవాసులకు ఇళ్లను నిర్మించుకోవడం జరిగిందన్నారు. పైగా ఆ భూమికి సంబంధించిన కేసులు హిందూపురం కోర్టులో నడుస్తున్నాయన్నారు. అదేవిధంగా హైకోర్టు నుండి సంబంధిత భూమికి సంబంధించిన ఆర్డర్ కాపీ కూడా మీకు అప్పగించడం జరిగిందని సిపిఐ కార్యదర్శి శివప్ప పేర్కొన్నారు. అటువంటి భూమికి 1బి రద్దు చేసి ఆ పేద కుటుంబాల వారికి ఇంటి పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నాయకులు నారాయణరెడ్డి, గౌతం, గుల్జార్, రవి, వెంకటేష్, నరసింహప్ప, మమత, రోజా, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

518 మంది విద్యార్థులకు ట్యాబుల పంపిణీ

ట్యాబులను పంపిణీ చేస్తున్న అధికారులు

బెలుగుప్ప, డిసెంబర్ 27 ప్రభాతవార్త : మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలలో మంగళవారం మండల విద్యాధికారి మల్లారెడ్డి, ఎంపిపి పెద్దన్న ఆధ్వర్యంలో 518 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. మండలంలో 10 జిల్లా ఉన్నత పాఠశాలలకు, ఒక కస్తూర్బా పాఠశాలలకు 7 ఎంపిపి పాఠశాలలకు ట్యాబులను పంపిణీ చేసినట్లు, ప్రతి ఒక్క విద్యార్థి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబుల ద్వారా, బోర్డు ద్వారా చెబితే గంట సేపు పడుతుందని, బై జ్యూస్ ట్యాబ్ ద్వారాచెబితే 15 నిమిషాలు పడుతుందని, ఇది జాతీయ స్థాయిలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కార్పోరేట్‌స్తాయి తరహాలో ఈ విధానాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్య, ఆరోగ్యంకు మండలంలోని నాడు నేడు కింద 9 కోట్లు భవనాలను నిరిర్మంచారని ఈ 518 ట్యాబులకు 1,34,60,000 మంజూరయ్యాయని తెలిపారు. ప్రతి విద్యార్థి విద్య, ఆరోగ్యంపై శ్రద్ధ ఉంచాలన్నారు. విద్యార్థులు జాతీయ స్థాయిలో ఎక్కడైనా బతకొచ్చాని తెలిపారు. ముఖ్యమంత్రి అందిస్తున్న పథకాలు ప్రజలందరికీ చేరువ కాలవాలని, ప్రతి ఒక్కరికీ నవరత్నాలు అందించాలని తెలిపారు. పాఠశాలలో నాడునేడు కింద గృహాలలో బాత్‌రూమ్‌లు, అన్ని సౌకర్యాలు కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఈ మూడు సంవత్సరాల్లో 15 కోట్లు అమ్మఒడి మంజూరైందని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత చదువులపైన దృష్టి పె ట్టాలని రాబోయే పరీక్షల్లో కూడా మన మండలం మొదటి స్థానంలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా ఎస్ఓ మంజుళ, వాల్మీకి కార్పోరేషన్ ఫెడరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు, బెలుగుప్ప సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగ, ఆవులన్న సింగిల్‌విండో ప్రెసిడెంట్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ శ్రీనివాసులు, సర్పంచులు రమనేపల్లి రమేష్, బెలుగుప్ప సర్పంచు సాలిబాయ్, జడ్పిటిసి మమత త్రిలోక్‌నాథ్, గంగవరం సర్పంచు రోజా, అనిమిరెడ్డిపల్లి సర్పంచు భారతమ్మ, ఎంపిటిసిలు బెలుగుప్ప శకుంతలబాయి, గంగవరం ఎంపిటిసి ప్రసాద్, ఎంపిటిసి పుష్పావతి, ఎంపిటిసి వెంకటరామిరెడ్డి, రాంసాగ్రం ఎంపిటిసి వీరబొమ్మన్న, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపురం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సర్పంచు రామిరెడ్డి

పట్టువస్త్రాలు సమర్పిస్తున్న దృశ్యం

బెలుగుప్ప, డిసెంబర్ 27 ప్రభాతవార్త : మండల పరిధిలో నక్కలపల్లి గ్రామంలో మంగళవారం ఆ గ్రామ సర్పంచు రామిరెడ్డి, గ్రామ పెద్దలు అమ్మవారికి పట్టువస్త్రాలను అందజేశారు. గణపతి పూజ, అమ్మవారికి కుంకుమార్చన, గట్టమ్మదేవత పూజ, వడిబియ్యం కార్యక్రమం నిర్వహించారు. వచ్చిన భక్తాదులకు అమ్మవారి మంగళ హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందించారు. సాయంత్రం 5 గంటలకు బోనాల పండుగలతో అమ్మవారిని తిలకించడానికి గ్రామ ప్రజలు బయల్దేరారు. అమ్మవారికి పూలమాల వేసి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్యాలరెడ్డి, రఘురామిరెడ్డి, రవిరెడ్డి, వెంకటరెడ్డి, రమేష్‌రెడ్డి, జగన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల సమయపాలన పాటించి రైతులకు న్యాయం చెయ్యండి

కుందుర్పి,డిసెంబర్,27,ప్రభాతవార్తః : మండల కేంద్రంలో,తాహిశిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమయపాలన పాటించడం లేదని 10గం,లకురావలసినవారు 12గం,లకురావడం 2గం,నుండి 3గం, వరకు భోజన విరామం 4.30గం, వెళ్ళిపోవడం సర్వసాదరణం అయిందని ప్రభాతవార్తతో యస్ మల్లాపురం భాస్కర్ తెనగల్లు తిప్పేస్వామి గోవిందు అన్వర్‌భాషా ఓబుళేశు వన్నూరప్ప వీరభద్రప్ప ప్రభాతవార్తతో అవేదనవ్యక్త పరుస్తూ, ప్రభుత్వవైపల్యాన్ని విమర్శించడం జరిగింది గతంలో స,హ,ఛ ద్వారా వివరణకోరిన మార్పురాలేదు.ఇది ఒకఅనవాయితీగా కొనసాగుతుంది. అధికారులే అత్మవిమర్శచేసుకోవాలి. తాహిశిల్దార్ షాబుద్దీన్‌ను వివరణ కోరగా భూ రీ సర్వే, హౌసింగ్ ,భూతగాదాలవల్ల ఆర్‌డిఓ కార్యాలయంలో మీటింగ్స్ వల్ల అలస్యం జరుగుతుంది అన్నారు,సాయంకాలం 8.00గం, వరకు పెండింగ్ పనులకు టైమ్ కేటాయిస్తామని పేర్కొన్నారు.

రెవెన్యూ సిబ్బంది సమయ పాలన పాటించడంలేదని అవేదన వ్యక్తపరుస్తున్న రైతులు →

గొర్రెల మందపై దూసుకెళ్ళిన బస్సు

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గొర్రెలు

విషాదంలో గొర్రెల కాపరి బలరాం

డి.హిరేహాళ్ డిసెంబరు 27 ప్రభాతవార్త : గొర్రెల మందపై ప్రైవేటు బస్సు దూసుకెళ్ళిన ఘటనలో 26 గొర్రెలు మృతి చెందాయి. మంగళవారం డి.హిరేహాళ్ మండలం ఓబుళాపురం సమీపంలో జాతీయ రహదారిపై ఈ సంఘటన చోటుచేసుకుంది. ఎస్.ఐ.రామకృష్ణారెడ్డి వివరాల మేరకు కాపరి గొర్రెలను మేతకు అడవికి తీసుకెళ్తుండగా బళ్ళారి నుండి చెళ్ళకెర వైపు వెళ్తున్న మృత్యంజయ ప్రైవేట్ బస్సు దూసుకెళ్ళిందని తెలిపారు. ఈ ప్రమాదంలో 11 గొర్రెలు మృతి చెందగా మరో 15 గొర్రెలు తీవ్ర గాయాల పాలయ్యాయన్నారు. అవి నడవలేని పరిస్థితిలో ఉన్నాయని అన్ని రోడ్డు పక్కన పడున్నాయన్నారు. దీంతో కాపరికి రూ.2 లక్షలు నష్టం వాటిల్లినట్లు ఎస్.ఐ. తెలిపారు.

లబోదిబో మంటున్న గొర్రెల కాపరి : గొర్రెల మృతితో కాపరి బలరాం లబోదిబో మంటు ఆవేదనకు గురయ్యారు. జాతీయ రహదారికి ఆవల ఉన్న కొండకు మేతకోసం తీసుకెళ్తున్న సమయంలో గొర్రెలు రోడ్డు దాటుతుండగా బస్సు ఒక్కసారిగా దూసు కొచ్చిందని కన్నీటి పర్యంతమయ్యారు. నాకు ఉన్న ఈ ఒక్క ఆదారం కూడా పోయిందని గొర్రెల సంరక్షణతో కుటుంబం పోషించుకుంటున్నాని దీంతో రోడ్డున పడ్డామని తెలిపారు. ఇక ప్రభుత్వం నష్ట పరిహారం అందించి తమ కుటుంబను ఆదుకోవాలని కాపరి విన్నవించుకున్నారు.

అభివృద్ధిలేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఇదేం ఖర్మ రాష్ట్రానికి

-పాళ్లూరులో ప్రజలతో ముఖాముఖి నిర్వహించిన తెలుగుదేశం నాయకులు


ఇదేం ఖర్మ నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం-ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధినేత, విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబునాయుడు సమర్థ పాలనలో రాష్ట్రం ఎంతో ప్రగతిపథాన నడిచిందని, పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చెందిందని, రాష్ట్ర రాజధానిగా చారిత్రాత్మక ప్రాధాన్యత ఉన్న అమరావతిని రాజధానిగా నిర్ణయం చేసి, శాసనసభను నిర్మించి,వేలాది ఎకరాల భూమిని ప్రజల అమోదంతో సమీకరణ చేసి అమరావతి రాజధానికి ఒక రూపు తీసుకువచ్చిందని, అయితే ఒక ఛాన్సు నినాదంతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి పాలనలో మూడు రాజధానుల నినాదంతో ప్రజలను మభ్యపెడుతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. మంగళవారం కంబదూరు మండలం పాళ్లూరు గ్రామంలో మండల కన్వీనర్ శివన్న నాయకత్వంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయచౌదరి,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి, మాజీ ఎంపిపి మోరేపల్లి మల్లికార్జున తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇదేం ఖర్మ బ్యానర్లు,ప్లేకార్డులు చేతబట్టి గ్రామంలో ప్రదర్శన నిర్వహిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు.అనంతరం ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు అనుగుణంగా పార్టీ రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలతో ముఖాముఖి నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వ పనితీరు,ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజాభిప్రాయాలను సేకరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి మాట్లాడుతూ నవరత్నాలతో సంక్షేమ రాజ్యాన్ని నిర్మించామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ప్రతి అవ్వకు, తాతకు పెన్షన్ ఇస్తామని పాదయాత్రలో గొప్పగా ప్రకటించుకున్న జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే పేదరికానికి నిర్వచనం చెబుతూ వెయ్యి చ॥అడుగుల ఇల్లు ఉండకూడదని,10 ఎకరాలకు మించి భూమి ఉండకూడదని, ఇంటికి వాడే కరెంటు 300 యూనిట్లు దాటకూడదని,అలవికాని నిబంధనలను విధించి పెన్షన్లు, ఇతర పథకాలు కూడా ఎగవేసేందుకు జగన్‌రెడ్డి ప్రయత్నిస్తూ తన చేతకాని తనాన్ని చాటుకుంటున్నారని విమర్శించారు.సంక్షేమ పథకాలకు నిభంధనలు పెట్టిన ప్రభుత్వం మద్యం విక్రయాలకు ధనికులు మాత్రమే సేవించాలని, పేదరికంలో ఉన్నవారు మద్యం సేవించరాదని ఎందుకు నిబందన పెట్టలేదని ఎద్దేవా చేశారు. అందుకే జగన్‌రెడ్డి పాలనపట్ల విసుగు చెందిన ప్రజలు చంద్రబాబు నాయకత్వం కోసం ఎన్నికలు ఎపుడు వస్తాయని ఎదురు చూస్తున్నారని, రానున్న రోజుల్లో జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని సాగనంపడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో దండా గోవిందచౌదరి, వెంకటేశులు, అవుల తిప్పేస్వామి, గాజుల శ్రీరాములు, పాపంపల్లి రామాంజనేయులు, క్లస్టర్ ఇన్‌చార్జి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విధులు భాధ్యతల పట్ల అవగాహన ..సమీక్ష నిర్వహిస్తున్న పంచాయితీ సెక్రటరీ

- గ్రామాభివృద్ధిలో సర్పంచ్ పాలక వర్గం ప్రధాన భాధ్యత వహించాలి
- విధులు నిర్వహణలో అవగాహన కల్గిన నాయకత్వం కల్గియుండాలి

విధుల పట్ల అవగాహన..సమీక్ష నిర్వహిస్తున్న సెక్రటరీ

కుందుర్పి, డిసెంబర్, 27 ,ప్రభాతవార్తః మండల కేంద్రం మేజర్ పంచాయితీ సర్పంచ్ మారుతేశ్వరీరామూర్తి,ఉపసర్పంచ్ కేశన్న సెక్రటరీ మాబూబ్‌భాషా అధ్వర్యంలో పాలకవర్గానికి (వార్డు మెంబర్లకు) సచివాలయ సిబ్బంకి విధులు భాధ్యతలు, చేసిన పనులపై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సెక్రటరీ మాబూబ్ బాషా మాట్లాడూతూ ప్రతి 3నెలలకు ఒకసారి పాలకవర్గం సమావేశం సర్పంచ్ జరపాలని, వార్డు మెంబర్లు తప్పక హాజరు కాలని, గైర్‌హాజరు అయితే పంచాయి రాజ్ చట్టం ప్రకారం చర్యలు తప్పవు అన్నారు. వార్డు మెంబర్లు వీది దీపాలు శుభ్రత పరంగా ఇతర సమాచారాలు, గ్రామ వార్డు వాలేంటీర్లకు సహకారం అందివాలని పేర్కొన్నారు సర్పంచ్ మారుతేశ్వరీరామూర్తి మాట్లాడుతూ నిధులు విడుదల అయినప్పుడు సిసి రోడ్లు ఎవరి వార్డులో వారు పనులు చేయించుకోవచ్చు అన్నారు సమస్యలు పరంగా వార్డుమెంబర్లు నాయకత్వం వహించి గుర్తింపు తెచ్చుకోవాలని సచివాలయ సిబ్బందికి సహకారం అందించాలన్నారు విదుల పట్ల అవగాహన పెంచుకొని తమ నాయకత్వాన్ని తామేనిరూపించు కోవాలన్నారు ఈకార్యక్రమంలో సచివాలయసిబ్బంది పంచాయితీ పాలక వర్గం పాల్గొనా ్నరు.

రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోంది -మాజీ మంత్రి పల్లె

ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తున్న మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 27, ప్రభాతవార్త : రాష్ట్రంలో దౌర్జన్యాలు దాడులు చేస్తూ వైసిపి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తోందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. మంగళవారం మండల పరిధిలోని నిడుమామిడి పంచాయతీ కేంద్రంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పల్లెతో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడున్నరేళ్ళ పాలనలో ప్రజలకు చేసింది శూన్యమన్నారు. ప్రజా సమస్యలు గాలికి వదిలివేసి దాచుకో...దోచుకో... అంటూ వైసిపి నాయకులు భూ అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. పెట్రోల్, డీజల్, నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందలేదని, ఇప్పుడు కరెంటు చార్జీలు పెంచడమే కాక మోటార్లకు మీటర్లు బిగిస్తున్నారన్నారు. ఈ అరాచక దౌర్జన్య పాలనకు చరమగీతం పాడడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల కన్వీనర్ విజయ్‌కుమార్, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, తెలుగుయువత కార్యనిర్వాహకకార్యదర్శి ఆంబులెన్స్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

వైద్యపరీక్షల చేస్తున్న ప్రభుత్వం

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 27, ప్రభాతవార్త : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా.నాగరాజు నాయక్ సూచించారు. మంగళవారం మండలంలోని ఇరగరాజుపల్లిలో వైద్యసిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగనీటి నిలువలు లేకుండా చూసుకోవాలన్నారు. వారానికి ఒక సారి తొట్టెలు శుభ్రం చేసి ఆరబెట్టాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలని, ఎక్కువగా ఆకుకూరలు వాడాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, విద్యార్థులకు చికిత్సలు చేసి వారికి మందులు అందజేశారు. వర్షాల కారణంగా దోమలు ఉత్పత్తి అయ్యి విషజ్వరాలు వ్యాపించే అవకాశం ఉందని, ఈ సూచనలు కనిపించిన వెంటనే ఆరోగ్యకేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. 104 అంబులెన్స్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నగేష్, సూపర్‌వైజర్ చంద్రకళ, ఎంఎల్‌హెచ్ విజయభాస్కర్, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

హౌసింగ్ గృహాలు, స్థలాల పరిశీలన

ఇంటి స్థలాల వద్ద తనిఖీ చేస్తున్న రెవెన్యూ అధికారులు

కొత్తచెరువు, డిసెంబర్ 27,ప్రభాతవార్త : మండల కేంద్రమైన కొత్తచెరువులో గత ప్రభుత్వ హయాంలో వేణుగోపాల స్వామి మాన్యం భూమిలో మంజూరుచేసినే హౌసింగ్ గృహాలను రెవెవన్యూ అధికారులు మంగళవారం పరిశీలించారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఎల్-1, ఎల్-2, ఎల్-3, ఎల్-4 లేఔట్ల నందు ఎన్ని గృహాలు నిర్మించారు. నిర్మించిన గృహాల యందు లబ్ధిదారులు నివాసముంటున్నారా?లేదా? ఖళీస్థలాలు, పునాది స్థాయిలో ఉన్నవి తదితర వాటిని రెవెన్యూ అధికారులు తనిఖీలునిర్వహించారు. బృందాలుగా విడిపోయిన రెవెన్యూ అధికారులు లబ్ధిదారుల జాగలోకి వెళ్ళి ఇళ్ళను, స్థలాలను పరిశీలించడం జరిగింది. అయితే కొంత మంది క్రయవిక్రయాలు జరిపారన్న ఆరోపణల నేపథ్యంలో ఈ తనిఖీలు నిర్వహిస్తున్న విషయం విధితమే. ఈ మేరకు కొంత మంది లబ్ధిదారులు ఇంటి స్థలాల యందు నీరు నిలువ ఉండి మడుగులను తలపిస్తున్నాయని, తాము గృహాలు ఎలా కట్టుకోవాలని రెవెన్యూ అధికారులను ప్రశ్నిస్తుండగా, మరి కొంత మంది తమకు గుట్ట ప్రాంతంలో స్థలం ఇవ్వడంతో వాటిని నిర్మించుకునేందుకు వీలు లేకపోయిందని, తమ స్థలం ఎక్కడుందో తమకే అంతుపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కొంత మంది రెవెన్యూ అధికారులు మీ స్థలం ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడే కట్టుకోండని లబ్ధిదారులపై వ్యంగాస్త్రాలు సంధించడం కనిపించింది. దీంతో విస్తుపోవడం లబ్ధిదారుల వంతు అయ్యింది.

పారామెడికల్ ఆన్‌జాబ్ ట్రైనింగ్ సెంటర్ సందర్శించిన కమిటీ సభ్యులు

ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించిన పారామెడికల్ సభ్యులు శ్రీనివాసులు దృశ్యం

కొత్తచెరువు, డిసెంబర్ 27, ప్రభాతవార్త : శ్రీసాయితేజ జూనియర్ కళాశాలలో పారామెడికల్ కోర్సులైన మల్టీపర్పస్ హెల్త్ వర్కర్(ఎంపిహెచ్‌డబ్ల్యూ), ల్యాబ్ టెక్నీషియన్ (ఎంఎల్‌టి) విద్యార్థులు స్వర్ణ క్లినిక్ నందు నెలరోజుల పాటు ఆన్‌జాబ్ ట్రైనింగ్ శిక్షణ పొందుతున్న తీరును శ్రీసత్యసాయి జిల్లా పారామెడికల్ కమిటీసభ్యులు ఎ.శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భగా శిక్షణ ఇస్తున్న తీరుతెన్నులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీసత్యసాయి జూనియర్ కళాశాలను సందర్శించి కళాశాలలో మౌళిక వసతులైన ల్యాబ్, పారామెడికల్ పరికరాలు తదితర వాటిని పరిశీలించారు. అనంతరం ఫిబ్రవరీలో జరిగే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు, రికార్డులు తదితర వాటిపై కళాశాల కరస్పాండెంట్ హేమావతి, ప్రిన్సిపాల్ వెంకటేష్‌లను అడిగి తెలుసుకున్నారు.

వాహనాల వేలం

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), డిసెంబర్ 27, ప్రభావార్త : బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.రాహుల్‌దేవ్ సింగ్ ఆదేశాల మేరకు పుట్టపర్తి సబ్ డివిజన్ ఎస్‌డిపిఓ టిడి.యశ్వంత్ ఆదేశాల మేరకు పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ నేరాలలో పట్టుబడిన 8 ద్విచక్రవాహనాలను డిసెంబర్ 28 బుధవారం శ్రీసత్యసాయి జిల్లా ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో వేలం వేయడం జరుగుతుందని ఎస్ఐ బాజ్జాన్ ఒక ప్రకనటలో తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనదలచిన వారు ముందుగా వాహనాలను నిర్ణయించిన ధరల మొత్తంలో 10 శాతం ధారావత్తు చెల్లించాలని, పుట్టపర్తిరూరల్ పోలీస్ స్టేషన్ నందు వారి ఆధార్ కార్డుతో పాటు ఒక గంట ముందుగా వచ్చి పేరు నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. మరిన్ని వివరాల కొరకు ఫోన్ 9440796839 నెంబర్‌కు సంప్రదించాలని ఆయన కోరారు.

30న వాహనాల వేలం

చిలమత్తూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

అక్రమ మద్యం తరలిస్తూ పట్టుబడిన వాహనాలకు ఈ నెల 30వతేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు చిలమత్తూరు పోలీసుస్టేషన్‌లో వేలం నిర్వహించనున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి రాహుల్‌దేవ్‌సింగ్ ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా 83 మోటర్‌సైకిళ్లు, 2 కార్లకు వేలం నిర్వహించనున్నారు. వేలంలో పాల్గొనే వారు 5 వేల డిపాజిట్ చెల్లించి ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకుని రావాలని ఆయన తెలిపారు.

వాహనాల వేలంలో రూ.16 లక్షల ఆదాయం

వేలం నిర్వహిస్తున్న పోలీసులు

పరిగి, డిసెంబర్ 27 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో మంగళవారం వాహనాల వేలం నిర్వహించారు. ఈ వాహనాల వేలంలో 82 వాహనాలకు గాను జిఎస్‌టితో కలిపి 16,18,842 రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం సమకూరినట్లు పరిగి ఎస్ఐ నరేంద్ర తెలిపారు. వాహనాల వేలంలో సెబ్ సూపరింటెండెంట్ రవికుమార్, సిఐ భార్గవరెడ్డి, ఎస్ఐ నరేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి మండలపూజ

అలంకరణలో అయ్యప్పస్వామి, అగ్నిగుండంలో నడుస్తున్న భక్తులు

హిందూపురం టౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త : పట్టణంలోని బెంగుళూరురోడ్డులో వెలసిన శ్రీఅయ్యప్పస్వామి ఆలయం, కిరికెరలోని మణికంఠస్వామి ఆలయంలో మంగళవారం అయ్యప్పస్వామి మండలపూజ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బెంగుళూరు రోడ్డులోని ఆలయంలో భక్తులు అగ్నిగుండంలో నడుస్తూ తమ భక్తిని చాటుకున్నారు. అదేవిధంగా కిరికెర లోని ఆలయంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో వైకాపా సీనియర్‌నేత కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మధుమతి, కిరికెరసర్పంచు భాగ్యమ్మ,గురుస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

వైకాపా ప్రభుత్వంతో ప్రజలు విసిగిపోతున్నారు

ప్రజలకు ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న నాయకులు

హిందూపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త : వైకాపా ప్రభుత్వంతో ప్రజలు విసిగిపోతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 11వవార్డులో టిడిపి నాయకులు పర్యటించి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమం

03ATP27_03ATP27.qxd 27-12-2022 PM 10:41 Page 1

ప్రాణాలు పోతే తెచ్చిస్తారా...??

-రద్దీచోట్ల రక్షణ కంచెల్లేని ట్రాన్స్‌ఫార్మర్ - చేతికందే ఎత్తులో విద్యుత్ తీగలు

ఆత్మకూరు డిసెంబర్ 27 ప్రభాతవార్త

అన్నీ కళ్లెదుటే కనిపిస్తుంటాయి,ప్రమాదకరమనీ ప్రమాదం పొంచి ఉందనీ తెలుసు.అయినా అంతులేని నిర్లక్ష్యం,ఏదైనా ఘటన జరిగితే అప్పటికప్పుడు స్పందిస్తారు.చర్యలు తీసుకుంటామంటారు.ఆతర్వాత షరా మామూలే.మళ్లీ ప్రమాదాలు జరగడమూ పరిపాటే.చేతికందే ఎత్తులో విద్యుత్‌తీగలు, ఒరిగి పోయి కూలేందుకు సిద్ధంగా ఉన్న స్తంభాలు..రక్షణ కంచెలేని ట్రాన్స్ ఫార్మర్లు, మండలంలో ఇలాంటివి చాలాచోట్ల కన్పిస్తాయి. అనుకోనిరీతిలో ప్రమాదాలు జరిగితే ప్రాణాలు గాల్లోకలిసిపోతాయి.ఇలా ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యులు..? అని పలువురు బాధితులు ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రంలోగల ఎస్‌సీ కాలనీలో ప్రధాన రహదారికి ప్రక్కన గల ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదాలు నిలయంగా మారుతుందని కాలనీ వాసులు పలుమార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసిన నిమ్మకునీరు ఎక్కినట్లు ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్త పరుస్తున్నారు.

పసిపిల్లలకు కూడా చేతికి అందే ఎత్తులో ఫీజు లు ఉన్నాయని పిల్లలు, మహిళలు,రైతులు ఈ దారి గూండా నిత్యం నడు స్తుంటారని,ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని ప్రశ్నిస్తున్నారు. ఆత్మకూరులో గల ఆర్డీటీ కాలనీలో గల ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తుపెంచాలని, పి.యాలేరు గ్రామంలోకూడేరుకు వెళ్లె రహదారి ప్రక్కన విద్యుత్‌తీగలు చేతికి అందే ఎత్తులో ఉన్నాయి ఎత్తుపెంచాలని విద్యుత్ అధికారుల కు,సచివా లయంలో

ఆర్డీటీ కాలనీలో తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ ఫార్మరు

పి.యాలేరులో కిందికి వచ్చిన తీగలు

గల అధికారికి తెలియజేసిన ఫలితం సున్న అని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.గత రెండుఏళ్లలో మండలంలో విద్యుత్ షాక్‌కు ఆరుమంది ప్రాణాలు పోగోటు కున్నారనేది సమాచారం.ఈ ఏడాదే మదిగుబ్బ గ్రామంలో ఇద్దరు విద్యుత్ ఘాతానికి మృతి చెందారు.గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. విద్యుత్ తీగలు గృహాలకు అనుకుని ఉండడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.ట్రాన్స్‌ఫార్మర్లకు కనీసం కంచె కూడా ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తు న్నారనేది అందిరికి తెలిసిన విషయమే. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మరును ఎత్తుపెంచాలని జూగుల సాలమ్మ,పుల్లన్న అధికారులను కోరారు.

గంగమ్మ పోలేరమ్మ దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

అనంతపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం ఆదర్శ నగర్‌లో వెలసిన శ్రీశ్రీశ్రీ గంగమ్మ పోలేరమ్మ, దేవాలయ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా నడిగడ్డ పుల్లయ్య, అధ్యక్షులు గాలం రామకృష్ణ,ఉపాధ్యక్షులుగా పాపరాయుడు, ఉపాధ్యక్షులుగా లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా చెరుకు శ్రీనివాసులు, ట్రెజరర్‌గా కృష్ణ మూర్తి, సహాయ కార్యదర్శిగా ఆదిమూలం రమేష్, కమిటీ మెంబర్లుగా కెవి. రమణ, బి.భాస్కర్, రాజేశ్వరి, నాగమ్మ, సభ్యులు ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. ఈ సందర్భంగా బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కెవి. రమణ మాట్లాడుతూ.. ఎంతో ఆధ్యాత్మిక భావనతో ఈ కమిటీ ముందుకు నడవాలని, ఆలయ అభివృద్ధి కోసం కమిటీ యావత్తు విశేషమైన కృషి చేయాలని, అందులకు అందరి సహాయ సహకారాలు తీసుకోవాలని, సంస్కృతి సాంప్రదాయలకు అద్దం పట్టేట్లుగా భవిష్యత్తులో కార్యక్రమాలు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని, ఈర్ష, ద్వేషాలు పక్కనపెట్టి సహృదయంతో అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆదాయ వ్యయాలను సమిస్టిగా నిర్వహించాలని, వ్యక్తి గత ప్రతి ష్టలకు పోకుండా అమ్మవారి సేవే పరమావధిగా భావించి పని చేయాలని, అందులకు అధ్యక్షులుగా ఎన్నుకోబడిన రామకృష్ణ అర్జులని బెస్త కుల దైవం అయిన గంగమ్మ పట్ల అతనికున్న భక్తి బావాలు ఎంతో ఉన్నతమైనవని కొనియాడారు.

నూతన కమిటీ సభ్యులు

పంచాయితీ రాజ్ వ్యవస్థ పతనం

- రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ సభ్యులు దేగల కృష్ణమూర్తి

శింగనమల, డిసెంబర్ 27 ప్రభాతవార్త

రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ వచ్చాక పంచాయితీ రాజ్ వ్యవస్థ పతనం దిశగా వెలుతోందని స్థానిక సర్పంచులను పట్టించుకోకుండా సచివాలయ సిబ్బంది తమ పని తాము చేసుకుపోతున్నారని, ఇది తీవ్ర అన్యాయమని రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ సభ్యులు దేగల కృష్ణమూర్తి పేర్కొన్నారు. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో జరిగిన రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ సమావేశంలో పంచాయితీ రాజ్ వ్యవస్థాపకులు వైవి రాజేంద్ర ప్రసాద్, సర్పంచు ఫోరం అధ్యక్షులు వాసుపల్లి లక్ష్మిముత్యాలరావు, ప్రధాన కార్యదర్శి బిర్రూ ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర పంచాయితీ రాజ్ సభ్యులు దేగలకృష్ణ మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్పంచుకు ఇచ్చిన నిధులు 8,660 కోట్లు తిరిగి మళ్లించాలని సర్పంచులకు, ఎంపిటిసిల కు గౌరవ వేతనం 15వేలు ఇవ్వాలని, పాత పద్ధతిలోనే విద్యుత్ బిల్లులు వసూలు చేయాలన్నారు. సచివాలయా ల కు ఇస్తున్న 20 లక్షల రూపాయలు ఎమ్మె ల్యేలకు కాకుండా సర్పంచుల ఆధ్వర్యం లోపనులు జరిగేలా చూడాలన్నారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనులు పంచాయితీ సర్పంచు ఆధ్వర్యంలో జరిగేలా చూడాలని రాష్ట్రంలో 12వేల గ్రామలకు ఉచితంగా విద్యుత్ ఇవ్వాలని పాతబకాయిలుగా చూపుతున్న 6వేల కోట్లు రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా నుంచి మట్ల గొంది సర్పంచు గాండ్ల రమేష్, గుమ్మేపల్లి సర్పంచు దేగల లలితమ్మ, వెంకటాపురం సర్పంచు వసంతకుమార్, ముత్యాలప్ప, చంద్రశేఖర్, కుమార్, అశోక్, జనార్ధన్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దేగల కృష్ణమూర్తి

ప్రభాకర్ చౌదరి ఆదేశాలతో ఇదేం ఖర్మ కార్యక్రమం

పాంప్లెట్లను పంచుతున్న టీడీపీనేతలు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

అనంతపురం మాజీ పురపాలక సంఘం అధ్యక్షులు, ఆవే సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్ వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఆదేశాలతో అనంతపురం నగరంలో మంగళవారం తెలుగు దేశంపార్టీ కార్యక్రమం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కరపత్రాలను పంచుతూ ప్రజలతో మమేకమై వారి కష్టాలను తెలుసుకుని తెలుగు దేశం పార్టీ అనంతపురం మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ చౌదరికి విశేషాలను తెలియజేస్తూ ప్రజలను చైతన్య వంతం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా వాణిజ్య పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వంకదారు వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మృతిచెందిన గుమ్మఘట్ట ఎఎస్‌ఐ మన్సూర్‌కు అంత్యక్రియలు - ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ

అనంతపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో

గుమ్మఘట్ట పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఎఎస్‌ఐ మన్సూర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియల కోసం జిల్లా పోలీసు శాఖ తరుపున రూ.25 వేలు అందజేశారు. జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి మన్సూర్ మృతపట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. 1993 బ్యాచ్‌కు చెందిన మన్సూర్ అనారోగ్యానికి గురై చనిపోయాడు. ఇతనికి భార్య వన్నూర్బీ, కొడుకు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. రాయదుర్గం పట్టణంలోని స్మశాన వాటికలో నిర్వహించిన అంత్యక్రియలు కార్యక్రమంలోరాయదుర్గం రూరల్ సిఐ యుగంధర్, గుమ్మఘట్ట ఎస్సై సునీత, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్, సిబ్బంది, మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

దస్తగిరి స్వామి కట్ట ప్రహారీ కలాంజనం నిర్మాణానికి విరాళం

శింగనమల, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని నడిమికేరి వీధిలో దస్తగిరి స్వామి కట్ట ప్రహారీ కలాంజనం నిర్మాణానికి మంగళశారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతి నిధి దండు శ్రీనివాసులు రూ.30 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని మతాలను గౌరవించుకోవడం మానవ ధర్మమని, మంచిమనస్సుతో చేసే ప్రతి కార్యక్రమానికి తాము అండగా ఉంటామని దస్తగిరి స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపైన ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, ఎం.ఆదినారాయణ, బెస్త నారాయణస్వామి, కాయల సురేష్, మసూద్ వలి, రంగస్వామి, రసూల్, మహబూబ్ బాషా, పోతు లయ్య తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న దండు శ్రీనివాసులు

నేడు విద్యార్థులకు ట్యాబుల పంపిణీ

శింగనమల, డిసెంబర్ 27 ప్రభాతవార్త

నేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బై జ్యూస్‌కంటెంట్ ట్యాబుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఎంఇఓ నరసింహరాజు

సాయిట్రస్టు ఆధ్వర్యంలో ఐదుగురు ఆత్మ బంధువులకు అంతిమ సంస్కారాలు

అంతిమ సంస్కారాల నిమిత్తం బాడీలను తీసుకెళ్తున్న దృశ్యాలు

అనంతపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో

సాయిట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ సందర్భంగా మృతి చెందినటువంటి ఐదుగురు ఆత్మ బంధువులకు అన్ని తామై సాయిట్రస్టు సభ్యులు అంతిమ సంస్కారాలు నిర్వహించారు. వివరాల్లోకి వెళితే.. ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 18న హెచ్‌ఐవి పాజిటివ్‌తో, అనారోగ్యంతో మృతి చెందిన నాగమునయమ్మ(35), ఈనెల 15న అనారోగ్యంతో మృతి చెందిన వెంకటనారాయణ (60), 17వ తేది గుర్తు తెలియని 35 సంవత్సరాల యువకుడు, రుద్రంపేటకు చెందిన మడుగు వెంకటరెడ్డి (55), బుడ్డప్పనగర్‌కు చెందిన మనూరు సీతమ్మ (83)లు వీరి మృతదేహాలను మార్చురీలో భద్ర పరచగా వారం రోజులు అయినా మందువులు ఎవరూ రాకపోవడంతో గుత్తిరోడ్డులోని హరిశ్చంద్ర ఘాట్‌లో అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

రైతు కోసం పాదయాత్ర విజయవంతం చేద్దాం..! కన్వీనర్ శ్రీనివాసులు

ఆత్మకూరు డిసెంబర్ 27 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గంలో రైతు సమస్యలపై మాజీ మంత్రివర్యులు పరి టాల సునీత చేస్తున్న రైతు కోసం తెలుగుదేశం పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల తెదేపా కన్వీనర్ శ్రీనివాసులు తెలియ జేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సింగం పల్లి గ్రామం నుంచి 29వ తేదిన ప్రారంభమయే రైతు పాదయాత్ర సింగం పల్లి తాండా ,వై,కొత్తపల్లి,పి.యాలేరు,ఆత్మకూరు వరకు 16 కిలోమీటర్లు పాద యాత్ర సాగుతుందని తెలిపారు.ఈ వైసీపీ ప్రభుత్వం రైతులకు చేస్తున్న అన్యాయాన్ని ఎండగట్టుతూ,రైతులు అనుభవిస్తున్న కష్టాలును తెలుపుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం నాయకులు,కార్యర్తలు,పరిటాల అభిమానులు, రైతు లు భారీ ఎత్తున పాదయాత్రలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని కన్వీనర్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు.

శ్రీనివాసులు

వైసిపి ప్రభుత్వం దుర్మార్గపు పాలన అవలంభిస్తోంది

నార్పల రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం దుర్మార్గపు పాలన అవలంభిస్తోందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని దుగుమర్రి పంచాయతీ నరసాపురం గ్రామంలోని ఎస్‌సి కాలనీలో 26వ రోజు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన కార్య క్రమంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి దుర్మార్గపు పాలనతో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. నిత్యా వసరవస్తువుల ధరలు, లభించని ఇసుక , పెరిగిన సిమెంట్, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, కరెంట్ బిల్లులు, ఇంటి పన్నులు ఇష్టానుసారం పెంచడం పరిశీలిస్తే వైసిసి దుర్మార్గపు పాలన అర్థమవుతోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ పి ఎల్ లక్ష్మీనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు భక్తవత్సల్, ఉపసర్పంచు జయకృష్ణ, బిసి సెల్ సోషల్‌మీడియా కో ఆర్డినేటర్ రాము, జిల్లా తెలుగు యువత కార్యదర్శి రాధాకృష్ణ, ఐటిడిపి అశోక్, ఎం.సత్తి, ఎ.శీనా, చంద్రబాబు, నాగేశ్వరరావు, బి.రామ్మోహన్, రాజారెడ్డి, ఆదిశేషు, రామ్మోహన్, సంజీవరాయుడు, రామాంజి, వీరనారప్ప, గోపాల్, శివశంకర్, కుళ్లాయప్ప, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రాలను అందచేస్తున్న టిడిపి నాయకులు

సైకో పోవాలి.. సైకిల్ పాలన కావాలి

- నగరంలో అభివృద్ధి ఎక్కడ..? - అర్బన్ ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రప్రజలకు అనేక సమస్యలు గురి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాకొద్దంటూ ఎక్కడికెళ్లినా ఇదే ప్రజల నుంచి వ్యక్తమవుతుందని మాజీ ఎమ్మెల్యే అనంతపురం అర్బన్ టీడీపీ ఇన్‌చార్జ్ వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. అదే విధంగా అనంతపురం నగరంలో అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదన్నారు. మంగళవారం 47వ డివిజన్‌లోని రంగస్వామి నగర్‌లో డివిజన్ అధ్యక్షులు, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి హాజరయ్యారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ కరపత్రాలు అందించారు. ప్రజల నుంచి పెద్దఎత్తున స్పందన లభించింది. భారీ ఎత్తున స్థానిక ప్రజలు హాజరయ్యారు. ఇంటి పట్టాలిస్తామని వైసీపీ ప్రభుత్వం మోసంచేసిందని ప్రజలు ఆరోపి ంచారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మరుతి కుమార్‌గౌడ్, బీసి సెల్ నగర అధ్యక్షుడు సిమెంట్ పోలన్న, మాజీ డిప్యూటీ మేయర్ గంపన్న, రాష్ట్ర కార్యదర్శిలు ఆదినారాయణ, దేవళ్ళ మురళీ, జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి సరి పూటి రమణ, నారాయణస్వామి యాదవ్, జిల్లా టిఎన్‌టియుసి అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్, టిఎన్‌టియుసి రాష్ట్ర అధికార ప్రతినిధి దల వాయి పెద్దమారప్ప, నగర మహిళా అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి, రాష్ట్ర కురుబ యాదవ సమన్వయ కర్త శివబాల, మాజీ కార్పోరేటర్ శ్రీధర్, రాధా దేవి, సరల, జానకీ రాష్ట్ర నాయకులు స్వప్న, హసీనా, షణ్ముఖ, గుర్రం నాగభూ షణ, ముక్తియార్, గోపాలగౌడ్, సుధాకర్ యాదవ్, బొమ్మినేని శివ, శ్రీనివాస్‌చౌదరి, బోయరాము, దలవాయి వెంకటేష్, రమాదేవి, కంఠాదేవి, కృష్ణవేణి, సంగా తేజశ్విని, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభాకర్‌చౌదరి

ప్రజలతో సమస్యలను తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

ఉచిత వైద్య శిభిరం

ఎస్కేయూ, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ఎస్కేయూ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ రెండవ యూనిట్ రాప్తాడు మేజర్ పంచాయితీతో డ్రామా కట్ట వద్ద శ్రీ శివసాయి ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఎస్కేయూ విసి ఆచార్య మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి వైద్య శిభిరాన్ని ప్రారంభిస్తూ ఉచిత వైద్య పరీక్షలను, ఉచిత మందుల పంపిణీని సద్వినియోం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. రాప్తాడు సర్పంచు తిరుపాల్ రక్తంలోని చెక్కర స్థాయిలు, రక్త పోటును నియంత్రణలో ఉంచుకోవాలనిచెప్పారు,. కార్యక్రమ అధ్యక్షులు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సోమశేఖర్ ఆరోగ్యకరమైన ఆహారపు అల వాట్లను అలవర్చుకోవాలని వివరించారు. యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సమన్వ యకర్త డా.మురళీ ధరరావు జాతీయ సేవా పథకం ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలోయూనివర్సిటీ బిఱుడి కళాశాల ప్రిన్సిపాల్ డా.సదాశివరెడ్డి ఇలాంటి కార్యక్రమాలను ప్రజలు విరివిగా ఉపయోగంచుకోవాలని తెలియజేశారు. డా.గౌరిశంకర్, డా.హేమలత, డా. చక్రధర్, పారామెడికల్ సిబ్బంది 150 మందికిపైగా పంచాయితీ ప్రజలకు తమ వైద్య సేవలను అందించారు. ఫార్మసీ కళాశాల రెండవ యూనిట్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వెంకటరమణ, వాలెంటీర్లు పాల్గొన్నారు.

మందులను పంపిణీ చేస్తున్న విసి రామకృష్ణారెడ్డి

గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

66వ పాఠశాల క్రీడా పోటీలు ఈ నెల డిసెంబర్ 22న అశోక్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో జిల్లాస్థాయి జరిగిన వెయిట్ లిఫ్టింగ్ అండర్-17 బాల బాలికల క్రీడా జట్లు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడి యం పాఠశాల అనంతపురం 7 బ్రాంచ్ నుంచి ఆ క్రీడా పోటీలోపాల్గొని ఒక స్వర్ణం,మూడు రజితములు మూడు కాంస్య పతకాలు సాధించారు. వచ్చే నెలలో జరిగేరాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని ఎజిఎం సుబ్బారె డ్డి, ప్రిన్సిపాల్ పర్వీన్, డీన్ చంద్రమోహన్‌లను అభినందించి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. అదే విధంగా పిఇటి విశ్వనాథ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

నేడు సమగ్ర శిక్ష కార్యాలయం ముట్టడి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం అనంతపురం పట్టణంలోని టివి టవర్ వద్ద ఉన్న సమగ్ర శిక్ష కార్యాలయం ముట్టడి కార్యక్ర మం నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. మంగళవారం నగరంటలని రామయ్య కాలనీ రామకృష్ణ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఏఐఎస్ఎ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఆలం, పిడిఎస్‌యు ప్రధాన కార్యదర్శి జి.వీరేం ద్రప్రసాద్, ఎస్సీ, ఎస్టీ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి, ఆర్‌సిసి రాష్ట్ర అధ్యక్షులు శివానంద, రాయలసీమ విద్యావంతుల వేదిక కోక న్వీనర్ వెంకటేష్, అనంత హక్కుల పోరాట సమితి అధ్యక్షులు సోమర రాహుల్ మాట్లాడుతూ.. విద్యాలయాలలో సరైన వసతులు కానీ, టీచింగ్, నాన్ టీచి ంగ్‌ఉద్యోగులు పూర్తిస్థాయిలో లేకపోవడం, ముఖ్యంగా ఫుడ్ ఏజెన్సీ విషయంలో ప్రభుత్వాలు సరైన నిర్ణయం తీసుకోకుండా ప్రభుత్వ మెనూ, పరిశుభ్రతను పాటించని ఏజెన్సీలకి అప్పగించడం ద్వారా ఈ నెల 23న శింగనమల కెజిబివిలో ఫుడ్ పాయిజన్ సంఘటనలు చోటు చేసుకున్నాయ న్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు ఐటిఐ కళాశాల అధ్యక్షులు వడ్డే శివ, ఎస్సీ, ఎస్టీ జేఏసి నాయకుల కుమార్, మాల మహానాడు టౌన్ ప్రెసిడెంట్ ఓబులరాజు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యమత్యంచాటుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

శింగనమల కెజిబివి విద్యార్థుల జీవితాలతో చెలగాటమా ఖబడ్దార్ - కలెక్టరేట్‌ఎదుట టిఎన్ఎస్ఎఫ్ ధర్నా

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

శింగనమల కెజిబివిలోరెండు సార్లు ఫుడ్ పాయిజన్ జరిగిన ఘటనలను నిరశిస్తూ టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలోమంగళవారం నగరంలో ని కలెక్టరేట్‌ఎ దుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగి పరుశురామ్ మాట్లాడుతూ.. నెల గడవక ముందే శింగనమల కెజిబివిలో రెండవసారి ఫుడ్ పాయిజన్ అవడం వల్ల దాదాపు 150 మంది విద్యార్థులు అస్వస్థతకు గురి కావడం జరిగిందన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కావడం వల్ల సంబంధిత పర్యవేక్షణ అధికారి (జిసిడిఓ)లోపం వల్లే జరిగిందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చెప్పడం జరిగిందన్నారు. మరీ జిల్లా అధికారులు స్పందించిన కూడా కేవలం పేపర్ వరకే చర్యలు ఉన్నాయన్నారు. ఈ ఘటనకు కారకులైన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ధనుంజయ్‌నాయుడు, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మినరసింహా, జిల్లా కార్యదర్శి శివకుమార్, శ్రీనివాసులు, సురేష్, భరత్‌చౌదరి, సాదిక్, మంజు, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న టిఎన్ఎస్ఎఫ్ నాయకులు

ఉర్దు పాఠశాలలను, ఉపాధ్యాయుల పోస్టులను కాపాడండి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

రాష్ట్ర సమగ్ర శిక్షకార్యాలయంలో పాఠశాల విద్యా కమిషనర్ సురేష్‌కుమార్‌ని రాష్ట్రఉర్దూ టీచర్స్ అసోషి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు లయన్ ఇమాం బాషా, అసోషియేట్ అధ్యక్షులు సయ్యద్ ముస్తాఖ్ హుస్సేన్‌లు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఉర్దు సెక్షన్ పాఠశాలలను, అందులో విధులు నిర్వర్తించే ఉర్దుఉపాధ్యాయుల పోస్టులను క్రమబద్ధీకరణ నుంచి మినహాయింపు ఇస్తూ యదావిధిగాకొనసాగించాలన్నారు. ఈ కార్యక్ర మంలో రూట రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులు అబ్దుల్ మునాఫ్, రాష్ట్ర సహా య ఆర్థిక కార్యదర్శి ముహ్మద్ రఫి, గుంటూరు జల్లా ప్రధాన కార్దయర్శి సయ్యద్ సమీవుల్లా, ఏలూరు జిల్లా నాయకులు ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా కమిషనర్ సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అంజదేస్తున్న దృశ్యం

రాష్ట్రస్థాయి క్రికెట్ జట్టుకు శ్రీ చైతన్య విద్యార్థుల ఎంపిక

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

.స్థానిక కోర్టు రోడ్డులో తొమ్మిదవ తరగతిచదువుతున్న ఉత్సవ్ ఆదర్శ్

04ATP27_04ATP27.qxd 27-12-2022 PM 10:38 Page 1

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉన్నతస్థానానికి ఎదగాలన్నదే సీఎం జగన్ లక్ష్యం - మంత్రి ఉషాశ్రీ చరణ్

శెట్టూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి.ఉషాశ్రీచరణ్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలన్నదే సీఎం జగన్ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా నేడు శెట్టూరు మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్ ప్రభుత్వం నుంచి 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా అందించే ట్యాబులు పంపిణీ చేయు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోజడ్పిటిసి మంజునాథ్, ఎంపిపి లక్ష్మిదేవి, సోమనాథ్‌రెడ్డి, వైసీపీ చెవుల కిష్టప్ప, సర్పంచు కుమార్, మాజీ సర్పంచు బొమ్మజీ రమేష్, పెరుగు పాళెం, సర్పంచి తీన్మార్ తిమ్మరాజు, విరుపాక్షి గౌడ్, మండల బూత్ కన్వీనర్ సుధాకర్, ఎంఈఓ శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేస్తున్న మంత్రి

కేబుల్‌వైరు చోరీ దొంగ అరెస్ట్
- రూ.10 లక్షల విలువైన కేబుల్‌వైరు, మోటర్‌సైకిల్ స్వాధీనం

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

జల్సాలకు అలవాటుపడి చోరీలకు పాల్పడుతూ జీవితాన్ని గడుపుతూ మోటర్‌కేబుల్‌వైర్లను చోరీకి పాల్పడుతున్న దొంగను అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 10 లక్షల రూపాయల విలువైన కేబుల్‌వైరును స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్‌పి విఎన్‌కె చైతన్య తెలిపారు. పట్టణ పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి మాట్లాడుతూ సత్యసాయి జిల్లా ముదిగుబ్బకు చెందిన దేవరకొండ సూర్యనారాయణ అలియాస్ సూరి తాడిపత్రి పోలీసుసబ్ డివిజన్ పరిధిలోని యల్లనూరు, పుట్లూరు, పెద్దపప్పూరు మండలాల్లోని రైతులకు చెందిన వ్యవసాయ మోటర్ల నుండి కేబుల్‌వైరును దొంగలించడం జరిగిందన్నారు. సూరి తాగుడు, జల్సాలకు అలవాటుపడి సులువుగా డబ్బు సంపాదించాలన్న ఉద్దేశ్యంతో మోటర్‌కేబుల్‌వైర్లను చోరీకి పాల్పడడంతో పాటు గంజాయి వ్యాపారం చేసేవాడన్నారు. ఇందుకోసం విశాఖపట్టణం నుండి గంజాయి తీసుకుని వచ్చి కదిరి, బెంగుళూరు ప్రాంతాల్లో అమ్ముతుండగా గతంలో ఇతనిపై కదిరి, కర్నాటకలోని బెంగుళూరు పోలీసుస్టేషన్లలో గంజాయి కేసులు నమోదయ్యాయన్నారు. గత రెండు సంవత్సరాల నుండి పుట్లూరు, పెద్దపప్పూరు, యల్లనూరు మండలాల్లోని గ్రామాల్లోని రైతుల తోటల వద్దకు వెళ్లి మోటర్లకు వున్న కేబుల్‌వైరు చోరీ చేసి ఎత్తుకెళ్లేవాడన్నారు. ఇదే క్రమంలో మడ్డిపల్లి తోట లో కేబుల్‌వైరు దొంగలి ంచుకుని వెళుతుండగా వెల్లుట్ల క్రాస్ వద్ద సూరిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి ఒక మోటర్‌సైకిల్, 10 లక్షల రూపాయల విలువైన కేబుల్‌వైరును స్వాధీనం చేసుకున్నా మన్నారు. నిందితున్ని విచారించగా 2 సంవత్సరాల్లో దాదాపు 6 వేల మీటర్ల కేబుల్‌వైరు దాదాపు 120 మంది రైతుల తోటల్లో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడన్నారు. మూడు మండలాల్లో ఆరు కేసులు నమోదు కాగా అందుకు సంబంధించి కేబుల్‌వైరును స్వాధీనం చేసుకుని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రైతులకు తిరిగి అప్పగించడం జరుగు తుందని డిఎస్‌పి తెలిపారు. ఈ సమావేశంలో తాడిపత్రి ఇన్‌చార్జ్ సర్కిల్ సిఐ చిన్నపెద్దయ్య, పట్టణ సిఐ ఆనందరావు, పుట్లూరు ఎస్ఐ గురుప్ర సాద్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి చైతన్య

ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి చొరవతో హంద్రీనీవా రైతులకు ఊరట..!
- అదనపు పంపులతో జనవరి నెలాఖరు వరకు కాలువ నీరు - ఇరిగేషన్ మంత్రి, అధికారులు హామీ
ఇచ్చారన్న ఎమ్మెల్సీ - ఎమ్మెల్సీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న ఆయకట్టు రైతులు

ఉరవకొండ, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ప్రత్యేక చొరవతో హంద్రీనీవా కాలువ కింద పంటలు సాగు చేసుకొంటున్న రైతులకు పెద్ద ఊరట లభించింది. కాలువకు మరో 4 అదనపు పంపులతో జనవరి నెలాఖరు వరకు నీటిని అందించడానికి రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి అంబటి రాంబాబు, ఉన్నతాధికారులు హామీ ఇచ్చారని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మంగళవారం విలేఖరులకు తెలిపారు. హంద్రీనీవా కాలువలో గత కొన్ని రోజులుగా నీటి మట్టం తగ్గుతుండటంతో పంటలు చేతి కొచ్చే సమయంలో పంటలు ఎండిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తగిన చర్యలు చేపట్టి జనవరి నెలాఖరు వరకు కాలువకు నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు మంగళవారం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డిను కలిసి విన్నవించారు. దీంతో వెంటనే స్పంది ంచిన ఎమ్మెల్సీ ఇరిగేషన్ మంత్రి అంబటి రాంబాబుతోపాటు ఈఎన్‌సీ, సీఈలతో ఫోన్లో మాట్లాడి కాలువలో నీరు తగ్గిందని పూర్తిగా ఆగిపోతే చేతి కొచ్చిన పంట రైతులకు నోటి కందకుండా నష్టపోతారని అదన పు మోటార్లతో నీటిని ఎత్తిపోస్తూ జనవరి నెలాఖరు వరకు నీరిచ్చి ఆదుకోవాలని విన్న వించగా మంత్రి, అధికారులు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్సీ తెలిపారు. రెండు రోజు ల్లో మరో 4 అదనపు మోటార్లను ఆన్ చేయించి కాలువకు జనవరి నెలా ఖరు వరకు నీటిని అంది స్తామని భరోసా ఇచ్చారని రైతులె వ్వరూ ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని ఎమ్మెల్సీ వివరించారు. దీంతో హంద్రీనీవా కింద పంటలు సాగు చేసుకొంటున్న రైతులు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డికు కృతజ్ఞ తాభివందనాలు తెలియజేశారు.

ఇరిగేషన్ మంత్రి అంబటితో ఫోన్లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వై.శివ రామిరెడ్డి

విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించండి -జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

కొత్తచెరువు, డిసెంబర్ 27, ప్రభాతవార్త

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం లక్ష్యంకు అనుగుణంగా మెనూ ప్రకారం మంచి పౌష్టికాహారం కూడా అందించాలని ఉమ్మడి శ్రీసత్యసాయి, అనంతపురం జిల్లాల జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం ఆమె మండల కేంద్రమైన కొత్తచెరువు లోని జిల్లాపరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలల రికార్డుల సుపరిశీలించడంతో పాటు మధ్యాహ్న భోజనం తీరుతెన్నులపై ఆరాతీశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి భోజనం అందించాలని ఏజెన్సీ వారికి సూచించారు. అనంతరం పాఠశాలలో పర్యటిం విద్యార్థులతో వారి సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికై అందిస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఇటీవల ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ట్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ట్యాబ్‌ల లో నిక్షిప్తమైన సమాచారాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమెవెంట స్థానిక జడ్పిటిసి గంగాదేవి, స్కూల్ కమిటీ చైర్మన్ గిరి, పుట్టపర్తి డిఎల్‌డిఓ శివారెడ్డి, ప్రధానో పాధ్యాయులు చెన్నక్రిష్ణారెడ్డి, సుమన, ముద్దల భాస్కర, వడ్డె పాపన్న, సుబ్బారావు, రామచంద్ర, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని వడ్డిస్తున్న జడ్పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

వీల్‌ఛైర్‌లో ఉన్న విద్యార్థితో ముచ్చటిస్తున్న జడ్పి చైర్‌పర్సన్

సంక్షేమఫలాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందించడం జగనన్నతోనే సాధ్యం - మంత్రి ఉషాశ్రీచరణ్

సంక్షేమఫలాలు వివరిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం డిశంబర్ 27 ప్రభాతవార్త,

సంక్షేమఫలాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందించడం జగన న్నతోనే సాధ్యం అని స్త్రీశిశు సంక్షేమశాకా మంత్రి ఉషాశ్రీ చరణ్ అన్నారు, మండలంలోని వేపులపర్తి గ్రామంలో గడప గడపకు వైయస్ఆర్‌సీపీ కార్యక్రమంలో పాల్గొన్నా మంత్రి ప్రతి గడపకు తిరిగి ప్రజలకు సంక్షేమఫలాలు అందుతున్న తీరును ప్రజలను అడిగి తెలుసుకొన్నారు.గ్రామ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్క రించేలా చేస్తానని మంత్రి అన్నారు ఈ కార్యక్రమంలో జడ్‌పి టీసి ప్రభావతి, ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి, కన్వినర్ బసవరాజు,జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ రామాంజినే యులు, రైతుసంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి,పాలబండ్ల చంద్రశేకర్, సర్పంచ్‌లు రంగప్ప,శెట్టిగారి మంజునాథ,పూజ,ఎంపిటీసిలు భూషప్ప, నరసిహ, సర్పంచ్‌లు ఎంపిటీసీలు, సచివాలయ సిబ్బంది, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

క్రీడలు, ఆటలు ద్వారా మానసికోల్లాసం
- శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ సింగ్

అనంతపురం క్రైం, డిసెంబర్ 27 ప్రభాతవార్త

నిత్యం విధుల్లో బిజీగా ఉండే పోలీసు సిబ్బందికి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మానసికంగా, శారీరకంగా ఎంతో ఉల్లాసాన్ని కలిగిస్తాయని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ సింగ్ అభిప్రాయ పడ్డారు. కొంత వరకు పని ఒత్తిడి నుంచి కూడా ఉపశమనం పొందవచ్చని, నిత్యం మనం చేసే విధులకు ఈ క్రీడా స్ఫూర్తి ఎంతో దోహదం చేస్తుంనది ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 30 వరకు జరిగే ఉమ్మడి జిల్లాల పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2022 స్థానిక పోలీసు పెరేడ్ మైదా నంలో మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో అనంత పురం, శ్రీ సత్యఆసయి జిల్లాలోని ఏఆర్ విభాగాలు, ఆల్ వింగ్స్, 8 సబ్ డివిజన్లు కలిపి 11 బృం దాలు పాల్గొన్నాయి. ముందుగా స్పోర్ట్స్ మీట్ అండ్ గేమ్స్ మీట్ ప్రారం భమైనట్లు సంకేతంగా కాగడా (జ్యోతి) వెలిగిం చారు. పతాకాలను ఆవిష్కరించారు. శుభ సూచికంగా తెల్ల కపోతాలను, బెలూన్లను ఎగురవేశారు. అనంతరం ఎస్పీమాట్లాడతూ..డిజిపి ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌నిర్వహిస్తున్నామన్నారు.

కాగడాను వెలిగిస్తున్న దృశ్యం

ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరైతే చర్యలు తప్పవు - జడ్పి చైర్మన్‌బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ప్రతి ఉద్యోగి సెలవులకు సంబంధించి ముందస్తు అనుమతి తీసుకోవాలని ఇష్టారాజ్యంగా విధులకు గైర్హాజరైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలోని సిబ్బందితో మంగళవారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎలాంటి అనుమతులు లేకుండానే కొం దరు విధులకు గైర్హాజరవుతున్నారని ఇకపై అలాంటి వాటిని ఉపేక్షించమని హెచ్చరించారు. అదే విధంగా ప్రతి ఉద్యోగి సమయ పాలన పాటించాలని సూచించారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. సమావేవంలో జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ శ్రీనివాసులు, గణాంక అధికారి చిత్రా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్పి చైర్మన్‌బోయ గిరిజమ్మ

పేద ప్రజల అభివృద్ధి సీఎం జగన్ అజెండా
- మంత్రి ఉషాశ్రీ చరణ్

పథకాలను వివరిస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

శెట్టూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

నవరత్నాలు, సంక్షేమ పథకాలు ద్వారా గ్రామీణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ అన్నారు. మంగళవారం మాకొడికి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు సత్యనారాయణరెడ్డి, జడ్పిటిసి మంజు నాథ్, మాజీ మండల కన్వీనర్ మంజునాథరెడ్డి, ఎంపిటిసిలు ఘనంగా స్వాగతం పలికారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి జగనన్నప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాలప్రజలు అభివృద్ధిచెందారని ఆమె తెలిజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తీ న్మార్ తిమ్మరాజు, లక్ష్మినాగరాజు, ఈరన్న, విరుపాక్షిగౌడ్, ఎంపిటిసి గీత మ్మ, మాజీ సర్పంచు రమేష్, శ్యాం సుందర్ చౌదరి, సోమశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ గొర్ల గంగాధర్, డిప్యూటీ తహశీల్దారు మహేశ్వర్‌రెడ్డి, ఇన్ చార్జ్ ఎంపిడిఓ గంగావతి, ఆర్‌డబ్ల్యూజె సురేంద్ర, ఎఈ జయకృష్ణ, ఇంజి నీర్ కాంచన, విద్యాశాఖ శ్రీధర్, ఏపిఓ రమేష్, ఏఈఓ ఆంజినేయులు, ఆర్టికల్చర్ అధికారి గౌసియాబేగం, ఏపిఎం సదనప్ప, వైసీపీ నాయకులు ఆశావర్కర్లు అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు హంద్రీనీవా జలాలు వరప్రసాదం
- పూడికతీత పనులకు నావంతుగా రూ లక్ష ఇస్తా - ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

కదిరి, డిసెంబర్ 27, ప్రభాతవార్త : కదిరి మండల పరిధిలోని పట్నం రంగనాయకునిచెరువు కింద 500 ఎకరాలకు సాగుబడికి మంగళవారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి తూము ద్వారా నీటిని విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ ఈ రోజు చాలా సంతోషకరమైన రోజు అని కదిరి నియోజకవర్గంలోనే అతిపెద్ద చెరువైన రంగనాయకునిచెరువు నుంచి సాగుబడికి నీటిని విడుదల చేసి రైతుల కళ్లలో ఆనందాన్ని నింపడం తన కెంతో గర్వంగా ఉందన్నారు. దివంగత ముఖ్యమ ంత్రి రాజశేఖర్‌రెడ్డి మానస పుత్రిక అయిన హంద్రీనీవా జలాలు నియోజకవర్గానికి వరప్రదాయనిగా మారాయని తెలిపారు. 2019 మునుపు కదిరి నియోజకవర్గం కరువుకాటకాలతో అల్లాడుతుండేదని కనీసం తాగడానికి కూడా తాగు నీటిలేని పరిస్థితులు మన కళ్లకు కట్టినట్లు చూశామన్నారు. రంగనాయకుని చెరువు ఆయకట్టు కంపచెట్లతో ముళ్లపొదలతో కూరుకుపోయి చెరువుఉ ందా లేదా అన్న పరిస్థితులు ఉండేవన్నారు. ప్రస్తుతం చెరువులో మళ్లీ జలకళ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషివల్ల జలకళను సంతరించుకున్నాయన్నారు. ఇప్పటికి నాలుగు సంవత్సరాలుగా హంద్రీ జలాలతో నీటిని నింపి మరువపారించిన ఘనత తమప్రభుత్వానికే దక్కిందన్నా రు. దాదాపు 500 ఎకరాలు ఆ యకట్టు ఉన్న ఈ చెరువుకి సాగు చేసుకునే రైతులకు వేసవిలో 3 నెలలు తప్ప మిగిలిన 9 నెల ల పాటు చెరువులో నీటిని నింపుతామన్నారు. ఆయ కట్టు దారులు రెండు పంటలు సాగుచే సుకునే విధంగా నీటిని చెరువుకు సరఫరా చేస్తామన్నారు. ప్రస్తుతం రెండు సంవత్సరాలుగా సాగుచే సుకోక పోవడంతో రైతులు పంటలు పెట్టక కాలువలు పాడుపడి పూడిక నిలిచిపోయిందన్నారు. పూడిక తీతకు నావంతుగా రూ లక్ష ప్రకటించారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి తోట అమర్నాథ్‌రెడ్డి, ఇరిగేషన్ డిఈ, జేఈలతో పాటు మండల కన్వీనర్ ప్రకాష్, అగ్రి బోర్డు మెంబర్ సుధీర్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఆనంద్‌నాయక్, టెంపుల్ ఛైర్మెన్ గోపాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

పంటసాగుకు నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

వైసీపీ పాలనలో ఏమి కొనలేక.. తినలేకపోతున్నారు.
- ముప్పు తిప్పలు పెడుతున్న సీయం జగన్ - ఇదేమీ కర్మలో ప్రజల గోడును విన్న బి.కె పార్థసారథి, సవితమ్మ

రొద్దం, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ఎన్నికల పాదయాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నవరత్నాల పేరుతో ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకుని అధికారం చేపట్టిన సీయం జగన్ రాక్షస పాలన కొనసాగిస్తున్నారని..అంతేకాకుండా ప్రజలను ముప్పతిప్పలు పెడుతూ విఫరీతంగా ధరలు పెంచారని మూడున్నర ఏళ్ల పాలనలో ప్రజలు వైసీపీ ప్రభుత్వంపై విసిగి వేశారని పోతున్నారని బి.కె పార్థసారథి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సబితమ్మలు వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రజలకు మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలు మేలుకోవాలన్న ఉద్దేశ్యంతో సీయం జగన్ చేస్తున్న కర్మ పాలనను టిడిపి అధినేత నారాచంద్రబాబునాయుడు ఇదేమి కర్మ రా ష్ట్రానికి అనేక కార్యక్రమాన్ని శ్రీకారం చూట్టారన్నారు. ఆయన ఆదేశాల మేరకు మండల పరిధి.లోని తాడంగి పల్లి, మోపర్లపల్లి గ్రామాల్లో టిడిపి శ్రేణులు ఇదేమి కర్మ మన రాష్ట్రానిక అనేక కార్యక్రమాన్ని నిర వ్హించారు. ఈ కార్యక్రమానికి బి. కె పార్థసారథి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ హాజరై గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుపుక న్నారు. గత మూడున్నర సంవత్సరాలుగా వైసీపీ పాలనలో ఏమి కొనలేని, తిని లేని పరిస్థితి నెలకొందని ప్రజలు వారి ముందు ఆవేదన వ్యక్తం చేశారు. బియ్యం మాత్రం డీలర్లు పంపిణీ చేస్తున్నారని.. టిడిపి పాలనా కాలంలో ప్రభుత్వ చౌకధాన్య డిపోలో 9 రకాల నిత్యవసర సరుకులు అందజేసేవారని ప్రజలు తెలిపారు. నిత్యవసర సరుకుల ధరలను ఆకా శాన్ని అంటుతు న్నాయని.. దీంతో బ్రతుకు భారమయిందని సీయం జగన్ పాలన అస్తవ్యస్తం గా ఉందని ప్రజలు తెలియజేశారు. బి.కె పార్థసారథి ప్రజలతో మాట్లాడుతూ బడుగు, బడుగు, బలహీన వర్గాలు ప్రజల అభివృద్ధి కోసం కృషి చేసింది టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. పాదయాత్రలో అప్యాయంగా పలకరించి ఓట్లు వేయించుకుని సీయం అయిన జగన్ మోసం చేస్తున్నారన్నారు. వైసీపీ హయంలో గ్రామాల్లో ఏమాత్రం అభివృద్ధి చేయ లేదనా న్నారు. టిడిపి హయాంలో పరి శ్రమలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. చాలా మంది అర్హులైన పింఛన్ దారులకు పిం చన్ తొలగించి అన్యా యం చేశారన్నారు. గ్రామాల్లో పక్కా ఇళ్లు నిర్మాణాలు చేయకుండా ఎక్కడ వేసిన గొగ్గలి అక్కడే అన్న చందంగా పునాదులకే పరిమితం అయ్యా యనా న్నారు. రాబోవు రోజుల్లో వైసీపీ ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజు లు దగ్గర పడ్డాయన్నారు. టిడిపి ఓటు వేస్తే మేలు జరుగుతుందన్నారు. ప్రజలు మేలుకోక పోతే నడిరోడ్డున పడే పరిస్థితి వస్తుందని, ఒక్క మారు ఆత్మను పరిశీలించుకుని రావణాసురుని పాలన కొనసాగిస్తున్న సీయం జగ న్‌కు గద్దే దించితే, రాష్ట్రంతోపాటు ప్రజలు భాగుప డుతారని ప్రజలకు తెలియజేశారు. తాడంగిపల్లి సర్పంచ్ మంజునాథ్‌కు బి.కె పార్థసారథి గజ మాల వేసి నాయ కులకు పూల వర్షం కురిపిస్తూ టపాసులు పేల్చి తప్పెట్లతో స్వాగతం పలికారు. ఈ కార్య క్రమంలో టిడిపి పార్లమెంటు మహిళా నాయ కురాలు సుబ్బరత్నమ్మ, అధికార ప్రతినిధి రొద్దం నరసంహులు, నియోకవర్గ కమిటిల అధ్యక్షులు ఇ. చిన్నప్పయ్య, నరహరి, మాదవనాయుడు, టైలర్ అంజినేయులు, పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు ఈసి హరీష్, మండల ప్రధాన కార్యదర్శి మురళీ, లీలావతి, సర్పంచ్ మంజునాథ్, నాగేం ద్ర, అశ్వర్థ నారాయణ, వెంకటేసులు, చంద్ర, అక్బర్, ఇమాం, ఎన్. గోవిందా జులు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నా రు.

ప్రజలను చైతన్య పరుస్తున్న బి.కె

ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటి కేసులపై మరింత అప్రమత్తంగా ఉండండి
- చట్టం పకడ్బందీగా అమలు చేయండి - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

పుట్టపర్తి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులపై మరింత అప్రమత్తత అవసరమౌతుందని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ తెలియజేశారు. మంగ ళవారం పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహి ంచారు. ఈ సమావేశంలో కలెక్టర్‌తో పాటు హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు. ఈసదర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడైనా ఎస్‌సి, ఎస్‌టి అట్రాసికి సంబంధించి తగిన ఆధారాలతో ఫిర్యాదు చేస్తే పరిశీలించి తాము చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న స్మశాన వాటికల సమస్యలను నెలరోజుల్లోగా పరిష్కరించాలని, జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను వచ్చే సమావేశం నాటికి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ప్రదాన కేంద్రం పరిసర ప్రాంతాల్లో త్వరలోనే అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కేసులలో బాధితులకు నష్టపరిహారంగా 55 కేసులకు రూ.28,87,500లు సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా అందజే య డం జరిగిందన్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు కింద ఇంకా 64 కేసులు ఉన్నాయన్నారు. హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ, ఎస్‌సి, ఎస్‌టి కేసులకు సంబంధించి ఎఫ్‌ఐఆర్ నమోదు అయితే సంబంధిత వ్యక్తులకు పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా స్మశాన వాటికల ఏర్పాటు అవసరమైతే ఎంపి ల్యాండ్స్ ఉండి అగ్రభాగం నిధులు కేటాయించడం జరుగుతోందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కేసులు నమోదు అయ్యాక కొంత మంది స్టే తెచ్చుకుంటున్నారని, స్టే అనేది కవచం కారాదని, కోర్టులను నిరంతరం మానిటరింగ్ చేయాలన్నారు. అరెస్ట్ చేయగలిగే కేసులలో సంబంధిత వ్యక్తులను అరెస్ట్ చేయాలని, ఎక్కడైనా చర్యలు తీసుకోలేదనే విషయమై మా దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసు కునేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి రాహు ల్‌దేవ్ సింగ్ మాట్లాడుతూ, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులను సకాలంలో పరిష్కరి ంచేందుకు కృషి చేస్తామన్నారు. దిశయాప్, 14456 ట్రోల్ ఫ్రీ నెంబర్‌పై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఎస్‌సి, ఎస్‌టి కమిటీ మెంబర్లు మాట్లాడు తూ, ప్రత్యేక ఎస్‌సి, ఎస్‌టి గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని, సికెపల్లి, ధర్మవరం మండలంలోని సీతారాంపల్లి, తనకల్లు మండలంలో మార్కవారి పల్లి, నల్ల మాడ మండలం దొన్నికోట, సోమందేపల్లి మండలం బ్రాహ్మణపల్లి, లేపాక్షి మండలం కొండూరు, కోరుకుంట్ల, తాడిమర్రి, తలుపుల, ఎర్రవంకపల్లి, ఎస్‌సి, ఎస్‌టి కాలనీ ప్రజలు, పలు సమస్యలను ఎదుర్కొం టున్నారని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వాటి పరి ష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిడి శివరంగ ప్రసాద్, ఆర్‌డిఓలు భాగ్యరేఖ, తిప్పేంద్ర నాయక్, రాఘవేంద్ర, ఎస్‌డిపిఓ హుస్సేన్‌పీరా, డిటిడబ్ల్యూఇ మోహన్‌రావు, ఎస్‌సి, ఎస్‌టి కమిటీ మెంబర్లు నరసింహమూర్తి, వెంకటేష్, శ్రీనివాసులు, గంగులయ్య, సురేష్, ఎన్‌జిఓలు ఫరూక్‌బాషా, వీరనారాయణ, మహబూబ్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.